# పెన్ పవర్

11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 95 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల గురువారం 11 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :95 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA THU 11 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


### 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు..

## రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

- చంద్రబాబు, లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన
- పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్ ది కీలకపాత్ర అని కాలవ వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తెలిపారు.

వివరాలు 2లో..

### ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష...

# సేకరణ పెరగడంపై సంతృప్తి

- ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- గత ఏడాదితో పోలిస్తే 32 శాతం పెరిగిన ధాన్యం సేకరణ
- ఇప్పటివరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు రూ.4085 కోట్ల చెల్లింపులు
- ఈ ఏడాది 50.75 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32 శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఏడాది మొత్తం 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించు కున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమీక్షా సమావే శంలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నా దెండ్ల మనోహర్ తో పాటు వ్యవసాయ, పౌరసం ఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

### జగన్‌పై పవన్ కల్యాణ్ ఫైర్

- పరకామణి చోరీ చిన్నదన్న జగన్ వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ ఫైర్
- వైసీపీ హయాంలో తిరుమలలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణ
- హిందువులు మెజారిటీ వర్గం అనడం ఒక భ్రమ అని పవన్ వ్యాఖ్య
- అన్ని మతాలకూ చట్టం సమానంగా వర్తించాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..

### మోదీ, రాహుల్ గాంధీ మధ్య

# 88 నిమిషాల భేటీ

- సీఐసీ, ఇతర కమిషనర్ల నియామకాలపై ప్రధానంగా చర్చ
- ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటికీ అభ్యంతరం తెలిపిన రాహుల్
- సమావేశాల్లో పాల్గొన్న అమిత్ షా





పెన్ పవర్ డెస్క్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల

వివరాలు 2లో..

## ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

- చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమేనని విమర్శ
- కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స
- రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని

వివరాలు 2లో..

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

### రాహుల్ పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా



పెన్ పవర్ డెస్క్: లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా

వివరాలు 2లో..



## మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం

- ప్రజలు మెచ్చేలా పాలన సాగాలని అధికారులకు సీఎం ఆదేశం
- అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించాలని సూచన
- ప్రజలపై భారం వేయం, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ నిర్వాకంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ఆవేదన
- రాష్ట్రంలోకి గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు వస్తున్నాయని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌ను సవరించడానికి కూడా వెనుకాడొద్దని సూచించారు. సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో..

### తిరుమల పరకామణి చోరీ కేసులో

## హైకోర్టు కీలక ఆదేశాలు

- కేసు దర్యాప్తునకు సీఐడీ, ఏసీబీకి గ్రీన్ సిగ్నల్
- నిందితుడి ఆస్తులు, లోక్ అదాలత్ రాజీపై విచారణకు ఆదేశం
- అప్పటి టీటీడీ అధికారి పోస్టుమార్టం నివేదిక సమర్పించాలని సూచన



పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో జరిగిన నగదు చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసేందుకు సీఐడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛని స్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సీఐడీ, ఏసీబీ డైరెక్టర్ జనరల్స్‌కు (డీజీలకు) వెసులుబాటు కల్పించింది.

వివరాలు 2లో..

## అమరావతిలో మరో కదలిక..

### రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు వడ్డమాను రైతుల గ్రీన్ సిగ్నల్



- అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు కదలిక
- వడ్డమాను గ్రామంలో భూములిచ్చేందుకు రైతుల అంగీకారం
- మంత్రికి పాసుపుస్తకాల అందజేత

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు తుళ్లూరు

వివరాలు 2లో..

## క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు.. ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

- బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో లక్ష కోట్లకు పైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు
- 'మీ డబ్బు మీ హక్కు' పేరుతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమం
- రెండు నెలల్లోనే రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు కేంద్రం వెల్లడి
- ఉద్గమ్ పోర్టల్ ద్వారా మీ డబ్బును సులభంగా తెలుసుకునే అవకాశం
- క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమన్న ప్రధాని




పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

## జమలపూర్ణమ్మను పరామర్శించిన జగన్



- విజయవాడలో పర్యటించిన జగన్
- అనారోగ్యంతో బాధపడుతున్న జమలపూర్ణమ్మ
- పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జగన్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బుధవారం విజయవా డలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పార్టీ సీనియర్ మహిళా నేత, ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ తిప్పరమల్లి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కేంద్రం నుంచి గట్టిగా లాగేస్తున్న చంద్రబాబు.. ఇదే సీఎం స్పెషల్!

కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తన ప్రత్యేకత చాటుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన నిధులలో సగభాగం కేంద్రం నుంచి తీసుకువస్తూ సీఎం చంద్రబాబు సమర్థంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సొంతంగా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వెచ్చించలేని పరిస్థితుల్లో కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసి గరిష్టంగా లబ్ధి పొందుతున్నారని చెబుతున్నారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని, కానీ సీఎం చంద్రబాబు తన అనుభవంతో పలు కేంద్ర పథకాలను రాష్ట్రంలో విరివిగా అమలు చేసి అభివృద్ధితోపాటు నిధుల కొరతను అధిగమిస్తున్నారని అంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోలేకపోయిందని విమర్శలు ఎదుర్కొంది. అదే సమయంలో కేంద్ర నిధులను ఇతర అవసరాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపించాయి. దీంతో పలు కేంద్ర పథకాలకు నిధుల విడుదలను కేంద్రం నిలిపేసింది. ప్రధానంగా పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా ఇతర అకౌంట్లకు మళ్లించడాన్ని కేంద్రం సీరియస్ గా తీసుకుంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కేంద్రమే నేరుగా పంచాయతీల అకౌంట్లకు నిధులు జమ చేయడం ప్రారంభించిందని గుర్తు చేస్తున్నారు.

ఇలా పంచాయతీలే కాకుండా దాదాపు 130కి పైగా కేంద్ర పథకాలను వాడుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్ది కేంద్రం నుంచి భారీగా నిధులు తెచ్చుకోవాలని ఆయన అధికారులను పదేపదే అప్రమత్తం చేస్తున్నారు. ఫలితంగా ఇటీవల పంచాయతీరాజ్ శాఖకు భారీగా నిధులు వచ్చాయని అంటున్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) కింద స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణకు కేంద్రం సూచనలు చేసింది. గత ప్రభుత్వంలో ఈ శిక్షణను పట్టించుకోకపోవడంతో స్థానిక సంస్థలకు కేంద్రం నిధుల విడుదలను ఆపేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను అప్రమత్తం చేయడంతో వెంటనే శిక్షణ కార్యక్రమాలు మొదలుపెట్టారు.

ఇలా 18 నెలల్లోనే 1.36 లక్షల మందికి శిక్షణ ఇవ్వడంతో రాష్ట్రం 24వ స్థానం నుంచి తొలిస్థానానికి ఎగబాకింది. దీంతో కేంద్రం నుంచి రాష్ట్రం వాటా నిధుల విడుదలకు మార్గం సుగమమైందని అంటున్నారు. అదేవిధంగా పూర్ణోదయ పథకాన్ని కూడా గత ప్రభుత్వం వాడుకోలేకపోయిందని అంటున్నారు. ప్రస్తుతం ఈ పథకంపై ఫోకస్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి కేంద్రం నుంచి రూ.40 వేల కోట్ల నిధులు సాధించాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఈ నిధులతో సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానపంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే సూచించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం సూచించారు. ఈ డబ్బు అంతా కేంద్రమే ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ లబ్ధి జరుగుతుందని అంటున్నారు. గత ప్రభుత్వం ఇలాంటి పథకాలను సమర్థంగా వాడుకోలేకపోవడంతో అభివృద్ధిని విస్మరించిందనే అపవాదును మూటగట్టుకుందని విశ్లేషిస్తున్నారు. జల జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్ ఇలా చాలా పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి కేంద్రం నుంచి భారీగా నిధులు సేకరిస్తున్నారని అంటున్నారు.

# మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

తిరుమల పరకామణిలో జరిగిన చోరీని చిన్న దొంగతనం అని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఇదే ఘటన మీ మతంలో జరిగి ఉంటే మీరు ఇలాగే స్పందించేవారా?" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమానంగా వర్తిస్తుందని ఉద్ఘాటించారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా.. హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండవనని స్పష్టం చేశారు.వైసీపీ హయాంలో తిరుమలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఆ అక్రమాలన్నీ ఇప్పుడు బయటపడుతున్నాయని అన్నారు. ఇటీవల పట్టు శాలువాల పేరుతో పాలిస్టర్ వస్త్రాలు సరఫరా చేసిన కుంభకోణం వెలుగులోకి వచ్చిందని గుర్తుచేశారు. తిరుమలలో జరిగిన అన్ని అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని తెలిపారు.

ఈ సందర్భంగా హిందూ సమాజంపై జరుగుతున్న వివక్ష గురించి ఆయన ప్రస్తావించారు. "హిందువులు మెజారిటీ అనడం ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా హిందువులు విడిపోయి ఉన్నారు" అని పవన్ వ్యాఖ్యానించారు. హిందూత్వంపై విమర్శలు వస్తే సెక్యులరిజం అంటారని, అదే ఇతర మతాలపై వ్యాఖ్యలు చేస్తే ఆయా మతాల వారంతా ఏకమవుతారని అన్నారు.

తమిళనాడులో ఓ న్యాయమూర్తి హిందూ సమాజ హక్కులను కాపాడేలా తీర్పు ఇస్తే, డీఎంకే ప్రభుత్వం ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడాన్ని పవన్ తప్పుబట్టారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, అన్ని ఆలయాలను దాని పరిధిలోకి తీసుకురావాలని ఆయన తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు.

# 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిష్ణాతులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు.

**పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కృషి అమోఘం**

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన కృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు. జగన్ అసమర్థ పాలనలో 24 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు, నేడు పారిశ్రామికాభివృద్ధి కారణంగా 8.2 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

**రెన్యూవబుల్ హబ్‌గా రాయలసీమ**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఆ ప్రాంతం రిన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా వెలిగిపోతోందని కాలవ శ్రీనివాసులు అన్నారు. "గతంలో చంద్రబాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొస్తే, దాని అనుబంధ సంస్థలను జగన్ ప్రభుత్వం తరిమికొట్టింది. కానీ నేడు రెన్యూ, చింతా వంటి సంస్థలతో రాయలసీమ పారిశ్రామికంగా పురోగమిస్తోంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామికవాడల అభివృద్ధికి కేంద్రం సహకారంతో రూ.4,900 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక దాదాపు 4 వేల మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. "జగన్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు నాయకత్వం, పవన్ కల్యాణ్ నిబద్ధత, ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను ఆపలేరు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల ఫలితాలను విశ్లేషించి, రాబోయే త్రైమాసికాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ప్రజల పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే పరిస్థితి ఉండకూడదు, ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరాలి. ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఇకపై డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.గత పాలకుల నిర్వాకం వల్ల 'ఏపీ బ్రాండ్' దెబ్బతిందని, అభివృద్ధి ఆగిపోయి, రాష్ట్రం అప్పుల పాలైందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ విధానాలతో కేంద్రం ఏకంగా నిబంధనలనే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. ఇప్పుడు రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, భారీ పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ సంసిద్ధత వంటి పరిణామాలతో ఏపీ నాలెడ్జ్ ఎకానమీగా మారుతోందని తెలిపారు.

**విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం**

ఈ సందర్భంగా విద్యుత్ ఛార్జీలపై సీఎం కీలక ప్రకటన చేశారు. ప్రజలపై భారం మోపే ప్రసక్తే లేదని, విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని తేల్చిచెప్పారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.5.19 నుంచి రూ.4.92కి తగ్గించామని, రాబోయే ఐదేళ్లలో దీన్ని రూ.4కి తగ్గించడమే లక్ష్యమని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు.. ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

- మొదటి పేజీ తరువాయి

'మీ డబ్బు మీ హక్కు' (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది.బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమని సూచించారు. దేశంలోని బ్యాంకుల్లో రూ. 78 వేల కోట్లు, బీమా కంపెనీల్లో రూ. 14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ. 9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు. గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు. ప్రజలకు వారి ప్రాంతీయ భాషల్లోనే అవగాహన కల్పిస్తున్నామని, సందేహాలను నివృత్తి చేస్తున్నామని

చెప్పారు.పాత బ్యాంకు ఖాతాలు, ఇన్సూరెన్స్ పాలసీలు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో తమకు తెలియని డబ్బులు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ప్రజలకు పలు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన 'ఉద్గమ్' పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

## అమరావతిలో మరో కదలిక.. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు వడ్డమాను రైతుల గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి

మండలం వడ్డమాను గ్రామ రైతులు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. అయితే, కౌలు ప్యాకేజీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి ఈరోజు వడ్డమాను గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు తమ అంగీకారాన్ని తెలుపుతూ, గుర్తుగా ముగ్గురు రైతులు తమ పాసు పుస్తకాలను మంత్రికి అందజేశారు.ఈ సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ, రాజధాని పరిధిలోని ఏడు గ్రామాల్లో ఇంకా 16,666 ఎకరాలకు పైగా భూమిని సమీకరించాల్సి ఉందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో రైతుల సలహాలు, సూచనలతోనే భూ సమీకరణ విధానాన్ని రూపొందించామని, ఇప్పుడు కూడా వారితో చర్చించి, వారి నిర్ణయాల ప్రకారమే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసులు, ఇతర కారణాల వల్ల రాజధాని పనుల్లో జాప్యం జరిగిందని అన్నారు.గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని రైతులు కోరగా, వాటిని వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజధానిలోని 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని, తొలి దశలో భాగంగా ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు జారీ చేశామని వివరించారు. రైతులు కోరిన విధంగా వడ్డమాను గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు.

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

- మొదటి పేజీ తరువాయి

తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%ూ×=%)పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.

## తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులపై విచారణ కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో ఈ కేసు లోక్ అదాలత్‌లో రాజీ కావడంపై కూడా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. కేసు విచారణను మరింత వేగవంతం చేసేందుకు, సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం సూచించింది. ఇది దర్యాప్తును మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడింది.అదేవిధంగా, ఈ కేసుకు సంబంధించి అప్పట్లో టీటీడీ ఏవీఎస్వోగా పనిచేసిన వై. సతీశ్ కుమార్ పోస్టుమార్టం నివేదికను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీ అధికారులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## జమలపూర్ణమ్మను పరామర్శించిన జగన్

- మొదటి పేజీ తరువాయి

జమలపూర్ణమ్మను ఆయన పరామర్శించారు.

నగరంలోని కేదారేశ్వరపేటలో ఉన్న జమలపూర్ణమ్మ నివాసానికి వెళ్లిన జగన్, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని స్థానిక పార్టీ నాయకులను ఆదేశించారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. తమ నేతను చూసేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు.

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య 88 నిమిషాల భేటీ

- మొదటి పేజీ తరువాయి

సమావేశాల సందర్భంగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు.నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా... 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది.అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ గాంధీ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని, దానిని లిఖితపూర్వకంగా కూడా సమర్పించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతంలో ఇలాంటి సమావేశాల్లో ప్రతిపక్ష నేతలు అభ్యంతరాలు తెలపడం సాధారణమే అయినా, ఈసారి భేటీ సుదీర్ఘంగా జరగడమే చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం కేంద్ర సమాచార కమిషన్‌లో సీఐసీతో సహా 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెప్టెంబర్ 13న హీరాలాల్ సమారియా పదవీ విరమణ చేసినప్పటి నుంచి సీఐసీ పదవి ఖాళీగా ఉంది. కమిషన్‌లో దాదాపు 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

# ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

- మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజయనగరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పుడూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యాఖ్యానించారు.

గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని బొత్స ఆరోపించారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నుంచి అనుమతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంపై ఉన్న రూ. 2.60 లక్షల కోట్ల అప్పుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

గుర్ల మండలంలో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విషయంలో రైతుల అభిప్రాయానికే తమ ప్రాధాన్యత అని బొత్స స్పష్టం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యతిరేకిస్తే, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి మానసిక స్థితి సరిగా లేదు

**మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే గోపిరెడ్డి వాటాలు పంచుకున్నారు**
**ఆ సొమ్ముతో మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సొంతంగా బిల్డింగ్ కట్టుకున్నాడు**
**కూటమిది సంక్షేమ పాలన**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 10 : నర్సరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోపిరెడ్డి మానసిక స్థితి సరిగా లేదని, అతన్ని సమాజంలో తిరగనివ్వడం ప్రమాదకరమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ప్రజా ప్రతినిధి అంటే లాభాపేక్ష లేకుండా మంచిని అందరికీ పంచాలని, కానీ గోపిరెడ్డి అరాచక శక్తిగా మారి సమాజ శాంతికి విఘాతం కలిగిస్తున్నాడని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గోపిరెడ్డి మరియు అతని అనుచరులు ఎన్నో తప్పులు చేసి కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ స్కానింగ్‌లకు డబ్బులు వసూలు చేయడం, సదరన్ సర్టిఫికెట్ల కోసం ఒక్కొక్కరి నుంచి 30 వేలు వసూలు చేయడం, జెనరిక్ మెడికల్ షాపుల నుంచి డబ్బులు వసూలు చేసి సొంత బిల్డింగ్ కట్టుకున్నాడని, అందులో గోపిరెడ్డి సగం వాటా తీసుకున్నాడని విమర్శించారువైసీపీ వారికి అలవాటైన తప్పుడు పనులను తమపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని, మా నాయకులు డబ్బులు వసూలు చేశారని మాజీ ఎమ్మెల్యే అనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని అన్నారు. ఉమ్మడి కూటమి నాయకులు మనోధైర్యంతో ముందుకు సాగుతారని తెలిపారు. గత వైసీపీ అధికారంలో గోపిరెడ్డి చేయని అరాచకం లేదని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకుడు లాయర్ చిన్నపరెడ్డి మీద దాడి చేసి అతని చేయి విరగకొట్టారని, రెండు నెలలు ఊర్లో లేకుండా చేశారని అన్నారు. అలాగే బీజేపీ నాయకుడు రామకృష్ణపై అక్రమ కేసులు బనాయించి 21 రోజులు జైల్లో పెట్టించాడని తెలిపారు. ఈ పరిణామాలపై అప్పటి నాయకుడు చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షించి తమకు అండగా నిలిచారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఎలమంద గ్రామంలో కార్యకర్తల శివరాత్రి ప్రభను ముందుకు సాగనీయకుండా అడ్డగించి గోపిరెడ్డి ఆపాలని ప్రయత్నం చేశాడని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించి భయపెట్టాలని చూసాడు. దైవకార్యాన్ని కూడా అడ్డుపడిన గోపిరెడ్డి నీచమైన నాయకుడని అన్నారు. ఆ సమయంలో కార్యకర్తలకు అండగా నిలబడి ప్రభను నడిపించుకోగలిగామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు 2024లో వైసీపీ గూండా పాలనకు బుద్ధి చెప్పి సుపరిపాలన అందిస్తున్న కూటమికి అధికారం కట్టబెట్టారని అన్నారు. అప్పటి నుంచి అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగుతున్నాయని అయన తెలిపారు. అది చూసి ఓర్చుకోలేని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కూటమి పాలనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారనరసరావుపేట నియోజకవర్గంలో ఈ 17 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. రెండు ఫ్లై ఓవర్లు నిర్మించామని, 20కి పైగా సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. కరోనా సమయంలో నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న తాను మరియు తన కార్యకర్తలు దాదాపు 46,000 మందికి అవసరాలు పంపిణీ చేశామని చెప్పారు. కరోనాకు భయపడి మృతి చెందిన శవాలను దహనం చేయడానికి కుటుంబ సభ్యులే భయపడుతున్న సమయంలో తాను 100 మందికి పైగా అంత్యక్రియలు చేశానని, ఇది మానవత్వానికి ప్రతీక అని అన్నారుమాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డిని వారి వైసీపీ నాయకులే వ్యతిరేకించారని, 2024లో అతనికి నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకూడదని జగన్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ధర్నాలు, రాస్తారోకోలు చేశారని గుర్తు చేశారు. గోపిరెడ్డి తన సొంత నాయకులను కూడా ఇబ్బంది పెట్టాడని, తన కార్యకర్తల కుటుంబాలను నాశనం చేశాడని ఎమ్మెల్యే ఆరోపించారు. కరోనా కాలంలో ప్రతిపక్షంలో ఉండి కొల్లి బ్రహ్మయ్య కాలేజీలో ఎంతో మందికి అన్నదానం చేశామని, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, డాక్టర్లకు, సిబ్బందికి ప్రతిరోజు అన్నదానం చేశామని తెలిపారు. ఇది ఓర్చుకోలేని గోపిరెడ్డి దాదాపు 200 మంది కోసం ఏర్పాటు చేసిన భోజనాన్ని లింగంగుంట్ల కాలువలో పారవేయించాడని ఆరోపించారుతనకు మనోధైర్యం ఎక్కువగా ఉందని, కమ్యూనిస్టు పార్టీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చానని, ఆరో తరగతి నుంచి పోరాటాలు తెలుసుకున్నానని అన్నారు. మనోధైర్యాన్ని, కష్టాన్ని నమ్ముకుని రాజకీయాల్లోకి వచ్చానని, కమ్యూనిస్టు పార్టీ నేర్పిన భావజాలం ప్రకారం ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్పారు. గోపిరెడ్డి ఆస్తులు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి వచ్చాడని, పార్టీని, కులాన్ని అడ్డం పెట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచాడని విమర్శించారు. 2019 తర్వాత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నరసరావుపేట నియోజకవర్గంలో కోడెల శివప్రసాదరావు చేసిన అభివృద్ధికి సంబంధించిన చిహ్నాలను, శిలాఫలకాలను అక్రమంగా తొలగించే పని చేశారని ఆరోపించారు. మేము ఎప్పుడూ నీవు వేసిన శిలాఫలకాలను పగలగొట్టలేదు, తొలగించలేదని, నీకు మాకు ఉన్న తేడా ఇదేనని అయన అన్నారుశానిటేషన్ విషయంలో నరసరావుపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కూటమి కార్యకర్తలు, నాయకులపై అక్రమ గంజాయి కేసులు, మద్యం కేసులు బనాయించావని, మేము ఎప్పుడూ అలాంటి తప్పుడు పనులు చేయలేదని అన్నారుఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు

# ప్రజాసమస్యల పై తక్షణ చర్యలు.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 10.:తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా మహిళా గ్రీవెన్స్ కు వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అరండల్ పేట, నగరంపాలెం సీఐలకు సూచిస్తూ, గ్రీవెన్స్ కు వచ్చిన సంబంధిత అర్జీలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బృందావన్ గార్డెన్స్, గెలాక్సీ బార్ రోడ్లలో విస్తరణ పనులు చేపడుతునప్పుడు ప్రజల ఆస్తులకు ఎక్కువ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 43వ వార్డు మెయిన్ డ్రైన్ విస్తరణ, వేళాంగిణీ నగర్ 1వ లైన్ లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, అలాగే 36వ డివిజన్ లోని చాకలికుంటను ఆక్రమణల నుంచి రక్షించేందుకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సిటీ ప్లానర్ రాంబాబును ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

**వరి నూతన వంగడాల ఉత్పత్తి**

# అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 10

బాపట్లలోని వ్యవసాయ పరిశోధన స్థానం ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. వరి పరిశోధన కేంద్రంలో పరిశోధన ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 14 రకాల వరి వంగడాలు ఇక్కడ నుంచే ఉత్పత్తి చేయడం అభినందనీయమన్నారు. ల్యాబ్ లో జరుగుతున్న కీటక శాస్త్ర పరిశోధన, ఎరువుల వాడకంపై పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు వారి పరిశోధన కేంద్రం నుంచి 14 రకాల వరి వంగడాలను ఉత్పత్తి చేసినట్లు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కృష్ణవేణి కలెక్టర్ కు వివరించారు. వివిధ రకాల వరి విత్తనాలను ఇక్కడి నుంచి పరిశోధించి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. నల్ల వరి, ఎర్ర వరి పంట రకాలను ఇక్కడే ఉత్పత్తి చేశామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గతంలో జరిగిన పరిశోధన వివరాలపై ఆరా తీశారు. ల్యాబ్ జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. క్షేత్రంలో వరి వంగడాలను ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# గత పాలకుల అవినీతి అరాచకాలు మీద ఇంకా ఎక్కువ దృష్టి పెట్టాలి..

**టిడిపి పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య..**



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 10.మన ప్రభుత్వం పట్ల అలాగే తెలుగుదేశం పార్టీ పట్ల అసంతృప్తి వ్యక్తం అవుతున్న ప్రధాన సమస్యలు. సమగ్ర సర్వే ద్వారా సృష్టించబడిన మరియు ఇతర రెవెన్యూ సమస్యలు సత్వరం పరిష్కారం కాకపోవడం వాటి పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారుతున్న బాధితులు అదే సమయంలో ఆయా సమస్యలు పరిష్కరించడానికి విపరీతంగా లంచాలు డిమాండ్ చేస్తున్న అధికారులు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నా ఇంకా ప్రభుత్వ ఉద్యోగులకు పి ఆర్ సి కమిషన్ వేయకపోవడం వారికి ఇంకా ఐర్ కూడా ప్రకటించకపోవడం. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నా ఇంకా అర్హులు అయిన వారికి కొత్తగా వృద్ధాప్య వితంతు పింఛన్లు మంజూరు చేయకపోవడం..చాలా గ్రామీణ ప్రాంత రోడ్లు జగన్ రెడ్డి పాలన నుంచి వారసత్వంగా వచ్చిన గుంతలకు గత ఏడాది కొంత ప్యాచ్ వర్క్ జరిగినా మళ్ళీ ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు తిరిగి యధాస్థితికి చేరి ప్రయాణాలు చాలా దుర్భరంగా తయారు అవుతున్నాయి.రాజధాని ప్రాంతంలో అపరిష్కృతంగా వున్న కొన్ని కొన్ని సమస్యలు మీడియాలో సోషల్ మీడియాలో చాలా విస్తృతంగా చర్చనీయాంశం కావడం వల్ల అవి చాలా కొద్ది మందికి సంబంధించిన సమస్యలు అయినా మొత్తానికి మొత్తం అల్ ఐస్ నాట్ వెల్ అనే సంకేతం వెళ్తుంది. ఈ 18 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులలో అగ్రభాగం ఉత్తరాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల్లో గ్రౌండింగ్ అవుతున్న నేపథ్యంలో పూర్వ తూర్పు గోదావరి జిల్లా నుంచి ప్రకాశం జిల్లా వరకు వున్న కోస్తా జిల్లాల పరిధిలో తాము వివక్షకు గురి అవుతున్నాము అన్న ప్రచారం ఎక్కువగా జరుగుతుంది.గ్రామీణ ప్రాంతాల్లో చాలా చోట్ల స్థానిక నాయకత్వం మధ్య ఆధిపత్య పోరు మరియు సరైన సమన్వయం కొరవడటం కారణంగా ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ స్థితి వ్యక్తం అవుతుంది.చాలా మంది శాసన సభ్యులు నేటికి నిజాయితీగా తమ గెలుపుకు దోహదం చేసిన వారు ఎవరు అన్న విషయాన్ని ఐడెంటిఫై చేసుకోకుండా తమకు నచ్చిన వారిని కోటరీగా మెయింటేన్ చేస్తుండడం వల్ల కేడర్ లో విపరీతమైన అసంతృప్తి వ్యక్తం అవుతుంది.నామినేటెడ్ పదవుల కేటాయింపులో కొన్ని సెలెక్టివ్ నియోజకవర్గాలకు దక్కిన ప్రాధాన్యత అన్ని నియోజకవర్గాలకు దక్కడం లేదు అన్న భావన ముఖ్యంగా రూట్ లెవెల్లో పని చేస్తున్న చాలా మంది సీనియర్లు, సమర్థులకు కూడా సరైన గుర్తింపు గౌరవం అవకాశాలు దక్కడం లేదు అన్న భావన చాలా ఎక్కువగా వ్యక్తం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఇష్టారీతిన చెలరేగిపోయిన చాలా మంది మీద చర్యలు తీసుకున్నా ఇంకా చాలా అంశాలకు సంబంధించి విచారణ ప్రాథమిక స్థాయిలో ఉండడం అలాగే ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సిన చాలా మంది మీద స్పష్టమైన ఆరోపణలు ఆధారాలు వున్నా. చర్యలు ఇంకా ప్రారంభం కాక పోవడం.రైతాంగానికి సంబంధించి ఈ ఏడాది తలెత్తిన యూరియా సంక్షోభం సమయంలో స్థానిక నాయకత్వం వారి వారి స్వంత అవసరాలకు ఇచ్చిన ప్రాధాన్యత చిన్న సన్న కారు రైతాంగం పట్ల శ్రద్ధ ప్రదర్శించలేదు అనేది వాస్తవం.ఇంకా కూడా కొన్ని సమస్యలు వుండి వుండొచ్చు కానీ నా దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు ఇవి.వీటిలో కొన్ని ప్రభుత్వ పరంగా ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించే ప్రక్రియ ఆల్రెడీ మొదలు పెట్టారు.ఒక టైమ్ బౌండెడ్ షెడ్యూల్ లో అన్ని సమస్యలు పరిష్కరించాలి అన్న కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు.నిన్నే రెవెన్యూ సమస్యలు మొత్తానికి మొత్తం ఒక సంవత్సర కాలంలో పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలి అని ఆదేశాలు ఇచ్చారు.రాజధాని ప్రాంత సమస్యలు కూడా టైం బౌండెడ్ గా పరిష్కారం కావాలి అని పెమ్మసాని చంద్రశేఖర్ , నారాయణ , తెనాలి శ్రావణ్ కుమార్ తో ఒక త్రిసభ్య కమిటీ వేసి పరిష్కారం దిశగా ముందడుగు వేశారు..రోడ్లు కొత్తగా వేయడానికి మరియు మరమ్మత్తులు అవసరం అయిన చోట్ల చేయించడానికి నిన్నే పరిపాలన అనుమతులతో పాటు నిధులు కూడా విడుదల చేశారు.ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు మీదే దృష్టి పెట్టాల్సి వుంది ఇవి ఆర్థికంగా భారంతో కూడుకున్న అంశం కావడం వల్ల ఆర్థిక వెసులుబాటు కోసం వెయిట్ చేస్తున్నారు అని అర్థం అవుతుంది.అర్హులు అయిన వారికి కొత్తగా పెన్షన్లు మంజూరుకు విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.అలాగే ఈ వారం పది రోజుల్లో పార్టీ సంస్థాగత కమిటీలు అన్ని ప్రకటిస్తున్న నేపథ్యంలో సంస్థాగత లోపాలను స్థానిక నాయకత్వం వల్ల ఎదురు అవుతున్న సమస్యలను వేగంగా అడ్రస్ చేయాల్సిన అవసరం వుంది.అలాగే మధ్య కోస్తా జిల్లాల అభివృద్ధి గురించి కూడా స్పష్టమైన కార్యాచరణ మొదలు పెట్టాలి.అలాగే గత పాలకుల అవినీతి అరాచకాలు మీద ఇంకా ఎక్కువ దృష్టి పెట్టాలి.నేను ప్రస్తావించిన ఈ సమస్యలు పరిష్కరించడానికి ఏమీ రాకెట్ సైన్స్ అవసరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు వీటి పరిష్కారం అనేది ప్రథమ ప్రాధాన్యతగా పరిగణిస్తే చాలు ఇంకో 10 ఏళ్ళు 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వమే కొనసాగేలా "కుడుము ఇస్తే పండుగ" అనుకునే అమాయక తెలుగుదేశం శ్రేణులే భుజం కాసి నిలబడతారు ఆ దిశగా ప్రయత్నం చేయాల్సింది మాత్రం నిస్సందేహంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ మంత్రి లోకేష్ బాబు మాత్రమే

**20 కిలోమీటర్ల రహదారులు**

# 10 కోట్ల రూపాయల నిధులు



బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు వెల్లడి: పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 10బాపట్ల నియోజకవర్గంలో అందమైన రహదారులు రూపుదిద్దుకోబోతున్నాయి.పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వీటి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. సుమారు 10 కోట్ల రూపాయల నిధులు వీటి కోసం మంజూరు చేసినట్లు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు.బాపట్ల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తాను చేసిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదంయు తెలిపి నిధులు మంజూరు చేయడం సంతోష కరంగా ఉందని అన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృతజ్ఞతలు తెలిపారు. కర్లపాలెం మండలం నాగరాజు పాలెం రహదారికి ఒక కోటి 78 లక్షలు, పొన్నూరు- చందోలు జడవల్లిని కలిపే రహదారి నిర్మాణానికి ఒక కోటి 47 లక్షలు, రేపల్లె ఖాజీ పాలెం ఆర్%డ%బి రోడ్డు నుండి కొత్తపాలెం వయా పరిశావారి పాలెం రోడ్డుకు ఒక కోటి 27 లక్షలు, తారకరామా ఎస్టీ కాలనీ నుండి కర్లపాలెం ఎం.వి.రాజుపాలెం రోడ్డుకు ఒక కోటి 43 లక్షలు, గణపవరం ఆర్ బి రోడ్డును కలుపుతూ కర్లపాలెం దండుబాట రోడ్డుకు 99 లక్షలు, పెదగొల్లపాలెం నుండి గణపవరం వయా నక్కల వారి పాలెం రోడ్డుకు 60 లక్షలు, పెదపులుగువారి పాలెం ఆర్ బి రోడ్డు నుండి మర్రి కట్టవ జడ్పీ రోడ్డుకు 42 లక్షలు, జాతీయ రహదారిని కలిపే కొండుభోట్లపాలెం రోడ్డుకు 11 లక్షలు, జాతీయ రహదారిని కలిపే సుబ్బారెడ్డి పాలెం రోడ్డుకు 91లక్షలు, నర్సాయపాలెం నుండి పైలబాట రోడ్డుకు 52 లక్షలు మంజూరైనట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వివరించారు. మొత్తం గా బాపట్ల నియోజకవర్గంలో 20 కిలోమీటర్ల మేర రహదారులకు సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు

# వరి నూతన వంగడాల ఉత్పత్తి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 10 బాపట్లలోని వ్యవసాయ పరిశోధన స్థానం ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. వరి పరిశోధన కేంద్రంలో పరిశోధన ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 14 రకాల వరి వంగడాలు ఇక్కడ నుంచే ఉత్పత్తి చేయడం అభినందనీయమన్నారు. ల్యాబ్ లో జరుగుతున్న కీటక శాస్త్ర పరిశోధన, ఎరువుల వాడకంపై పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు వారి పరిశోధన కేంద్రం నుంచి 14 రకాల వరి వంగడాలను ఉత్పత్తి చేసినట్లు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కృష్ణవేణి కలెక్టర్ కు వివరించారు. వివిధ రకాల వరి విత్తనాలను ఇక్కడి నుంచి పరిశోధించి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. నల్ల వరి, ఎర్ర వరి పంట రకాలను ఇక్కడే ఉత్పత్తి చేశామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గతంలో జరిగిన పరిశోధన వివరాలపై ఆరా తీశారు. ల్యాబ్ జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. క్షేత్రంలో వరి వంగడాలను ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## నల్లమల్ల అడవుల్లో స్వయంభుగా వెలసిన సింగరెట్ల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంను సందర్శించిన ఏపీ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్



పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 10ఃమండల కేంద్రమైన కారంపూడి మండలంలో పేట సన్నీ గండ్ల గ్రామ శివారులో శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఏపీ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ను బుధవారం ఏపీ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సందర్శించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి సిహెచ్.శివనాగిరెడ్డి, ధర్మకర్త గుండాల శ్రీనివాసరావు శాలువతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దేవాలయం పునః ప్రారంభం గురించి చర్చించారు. మ్యాచింగ్ కాంట్రిబ్యూషన కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. దేవాలయం పునః ప్రారంభం పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు దారు నాయక్ , మండల నాయకులు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## ఈనెల 12 న రక్షణ సేవ పెన్షనర్లకు అవగాహన సదస్సు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 10 బాపట్ల, కొత్త ఆర్ టి సి బస్టాండ్ సమీపాన ఉన్న టిటిడి కళ్యాణ మండపం నందు ఉదయం 10 గంటలకః జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారిణి ఆర్. గుణ షీలా. రక్షణ సేవ పెన్షనర్లు, రక్షణ పౌర పెన్షనర్లు కుటుంబ పెన్షనర్లు (స్పర్శ్)సంబంధించిన ఫిర్యాదులు పరిష్కారం చేయబడుతుందని జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారిణి ఆర్. గుణషీలా బుధవారం ఒక ప్రకటనలో తెలిపాం ఈ నెల 12న బాపట్ల జిల్లా కేంద్రం, కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపాన ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కళ్యాణ నందు ఉదయం 10 గంటలకు సి డి ఎ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో సిస్టం ఫర్ పెన్షన్ అడ్మినిస్ట్రేషన్ రక్ష స్పర్శ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రక్షణ సేవ పెన్షనర్లు, రక్షణ పౌర పెన్షనర్లు మరియు కుటుంబ పెన్షనర్లు (స్పర్శ్)సంబంధించిన ఫిర్యాదులు మరియు ప్రశ్నలకు రక్షణ ఖాతాల విభాగం అధికారులు మరియు సిబ్బంది హాజరై పరిష్కారం చేయబడుతుందని, రక్షణ పెన్షనర్లు మాన్యువల్ మరియు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను కూడా సమర్పించవచ్చునని, ఈ కార్యక్రమానికి ఆర్మీ రికార్డ్స్ నుండి సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని, ఈ అవగాహన కార్యక్రమానికి గుంటూరు, బాపట్ల, పలనాడు జిల్లాలలో నివసిస్తున్న రక్షణ శాఖ పెన్షనర్లందరూ తమ ఒరిజినల్ మిలటరీ డిశ్చార్జ్ సర్టిఫికెట్లును, పెన్షన్ పేమెంటు ఆర్డర్ పెన్షన్ పాస్ బుక్,ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు తమ కుటుంబ సభ్యుల వివరములు మరియు తమ పెన్షన్ కి లింక్ చేయబడిన మొబైల్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మరియు తమ ఫిర్యాదులను పరిష్కరం చేసుకోవచ్చునని ఆమె ఆ ప్రకటనలు తెలిపారు

## ఘనంగా కోటి సంతకాల సేకరణ



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,10ఃవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారఈ సందర్భంగా ఫ్లెక్సీలతో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీల నమూనాలను చూపిస్తూ రాష్ట్రంలో ఎన్ని మెడికల్ కాలేజీలు పూర్తి అయినవో ప్రజలకు అర్థం అయ్యేలా అశోక్ బాబు వివరించారు.అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చుండూరు మండల పరిధిలో 15758 మంది సంతకాలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొల్లూరు 12737, భట్టిప్రోలు 11184, అమృతలూరు 12058,వేమూరు మండలంలో 10246 మంది సంతకాలు చేయడం జరిగిందని, నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మొత్తం 62 వేల 037 మంది సంతకాలు చేశారని అశోక్ బాబు తెలిపారు.కూటమి ప్రభుత్వ నాయకులకు రాష్ట్రంలో పూర్తి కాబడిన మెడికల్ కాలేజీలు వారి కళ్ళకు కనబడడం లేదని కనిపించని వారు దివ్యాంగుల పెన్షన్ కు అర్హులుగ అవుతారని ఎద్దేవా చేశారురాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను,విద్య,వైద్యరంగాలను నిర్వీర్యం చేసిందని,దాని వలన పేద ప్రజలకు సరైన విద్యా,వైద్యం అందటం లేదని అశోక్ బాబు అన్నారు.తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు అశోక్ బాబు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారుఅనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంతకాలతో సేకరించిన 62 వేల పైచిలుకు కోటి సంతకాల పాంప్లెట్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి మెడికల్ కాలేజీల శకటంలో బాపట్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో అందజేసేందుకు పలువురు నాయకులు కార్యకర్తలు కలిసి అశోక్ బాబు బాపట్ల వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకి గిట్టుబాటు ధర కలిపించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 10ఃధాన్యం, పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటల కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని,భూమిలేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని,అందుకు గాను 6 కొట్ల70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో విఫలమవుతుందని తేమ శాతం పేరుతోనూ,ధాన్యం రంగు మారిందని, తాలు, తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారు. పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదని కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్ చార్జిలు,కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్ కుమ్మక్కైధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నరన్నారు.దీంతో 75 కేజీల బస్తాను రూ.1200 అమ్ముకొని బస్తాకు రూ.400 నుంచి 500 వరకు నష్టపోతున్నారు.ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీ యం యాప్,సీం యాప్ ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారు.రాష్ట్రంలో 2.50 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగింది. సుమారు 13లక్షల దిగుబడి వస్తుదని అధికారుల మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో రూ.1600 నుంచి 1700 మధ్యలో కొనుగోలు చేస్తున్నారు. మొక్కజొన్న కొనుగోలు చేయడానికి ఇంతవరకు కేంద్రాలే ఏర్పాటు చేయలేదన్నారు. ఈ ఏడాది 11.20 లక్షల ఎకరాల్లో పత్తి పండించారని ఖరీఫ్ ప్రారంభం నుండే పత్తి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు,తెగుళ్ల వల్ల 3 లేక 4 క్వింటాళ్ళకు మించి దిగుబడి రాలేదన్నారు.దిగుబడి కూడా రంగు మారడంతో నాణ్యత లేదని సీసీఐ కొనుగోలు కేంద్రాలు అనేక కొర్రీలు పెట్టి ప్రైవేటు అపారస్తులుకు అమ్ముకునే విధంగా వ్యవహారించడం బాధాకరమని దీంతో పత్తి రైతులు దయనీయమైన దుస్థితిలో ఉన్నారని రాయలసీమ జిల్లాలలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కిలో అరటి పండ్లకు 50 పైసలు కూడా ధర రావటం లేదన్నారు. వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతుల ఆదాయాన్ని గండి కొడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో అరటి రైతులు ఉన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలతోపాటు ఆక్వా రైతులు పరిస్థితి కూడా దయనీయంగా మారింది.ఎగుమతి,దిగుమతి విధానాలు స్వదేశీ రైతంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. దేశ రైతంగానికి నష్టం చేసే విధానాల్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని దీంతో రైతుల కుటుంబాలు కుదేలు అవుతున్నాయన్నారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని రైతాంగ ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఇది చాలదన్నట్టు రైతు ప్రయోజనాలకు నష్టం చేసే విధంగా సీడ్ బిల్లు, విద్యుత్తు బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి పోతున్నాయన్నారు. కొనుగోలు నిబంధనలు సడలించి ధాన్యం,మొక్కజొన్న,పత్తి తదితర పంటలను మద్దతు ధరలకే కొనుగోలు చేస్తామని ,అరటి రైతులకు న్యాయం చేస్తామని,ఉల్లి పంట రైతులకు హెక్టారకు రూ.50వేలు ఇస్తామని, భూమిలేని ప్రతి కౌలురైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేస్తామని అనేక వాగ్దానాలు చేశారు వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను వలన రూ.5500 కోట్లు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.1000 కోట్ల మేర రైతులకు నష్టం జరిగిందని ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైన రైతాంగానికి నష్ట పరిహారం అందించలేదని కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వచ్ఛంద పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో భీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారని ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ కింద డిమాండ్స్ పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.కలెక్టర్ కి అందజేసిన వినతిపత్రం లో ప్రధాన డిమాండ్స్ పేర్కొన్నారు. నిబంధనలు సడలించి ధాన్యం,మొక్కజొన్న,పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలన్నారు.భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు,వ్యవసాయ,ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలని మార్కెట్ లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి,నిమ్మ,బత్తాయి రైతులను ఆదుకోవాలని కోరారు.మొంథా తుపాను, ఆధిక వర్షాలు,వరదలు, కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయినరైతులకు,కౌలురైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించాలని రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలన్నిటికి ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలు అన్నిటిని మాఫీ చేసి రైతులను,కౌలురైతులను ఆదుకోవాలని వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు,కౌలు రైతు కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు.స్వదేశీ రైతాంగానికి నష్టం చేసే వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై గతంలో ఉన్న సుంకాలను పునరుద్ధరించాలి. దేశం నుంచి ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేయించాలని రైతు వ్యతిరేక విద్యుత్ బిల్లు,సీడ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రొయ్యలు,చేపలకు కూడా మద్దతు ధరల ప్రకటించి ఆక్వా రైతుల నష్టపోకుండా చర్యలు చేపట్టాలని సీడ్ కు, ఫీడ్ కు, విద్యుత్తుకు సబ్సిడీ అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరుపున ఆయన తెలిపారు

## భారతీయ జనతా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ శనక్కాయల రాధా మాధవి...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 10.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో మహిళా మోర్చా కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, పార్టీని ప్రతి ఇంటి దాకా చేర్చే దిశగా కొత్త అధ్యక్షురాలు డాక్టర్ మాధవి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాము అని తెలిపారు. మహిళల సంక్షేమం, భద్రత, సాధికారతపై బిజెపి తీసుకుంటున్న కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో మాధవిముందుండాలి అన్నారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంలో, వారికి రాజకీయ అవగాహన కల్పించడంలో మహిళా మోర్చా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కొత్త నియామకం మహిళా మోర్చాను మరింత చైతన్యవంతం చేస్తుంది అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ మాధవి సేవాభావం, క్రమశిక్షణ, ప్రజల మధ్య ఉన్న అనుభవంతో మహిళా మోర్చాను కొత్త దిశలో నడిపిస్తారు అని అభినందించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనది. కొత్త అధ్యక్షురాలు జిల్లా వ్యాప్తంగా మహిళా కార్యకర్తలను మరింత చైతన్యపరిచేలా పనిచేయాలని కోరారు.నూతనంగా నియమితులైన జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాధవి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నా శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తాను. మహిళల సమస్యలను పార్టీ వేదికగా వెలుగులోకి తీసుకువస్తూ, మహిళా మోర్చాను జిల్లాలో బలంగా విస్తరింప జేస్తాను అని తెలిపారు. ఈకార్యక్రమంలో తులసి రామచంద్ర ప్రభు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు, నాగమల్లేశ్వరి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ, జిల్లా కార్యదర్శి కె. నారాయణరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి దుర్గా భవాని, కోలా రేణుక, మూడో మండల మహిళా అధ్యక్షురాలు బెహరా గాయత్రి, మాజీ కార్పొరేటర్ శ్రావణకుమారి, చావలి పద్మ, రావూరి లక్ష్మి, విమలాదేవి, కే. రేణుక, కే. విజయలక్ష్మి, వాణి త్రిపురమల్లు, కే. శ్రీదుర్గా తదితర మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వరి నూతన వంగడాల ఉత్పత్తి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 10 : బాపట్లలోని వ్యవసాయ పరిశోధన స్థానం ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. వరి పరిశోధన కేంద్రంలో పరిశోధన ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 14 రకాల వరి వంగడాలు ఇక్కడ నుంచే ఉత్పత్తి చేయడం అభినందనీయమన్నారు. ల్యాబ్ లో జరుగుతున్న కీటక శాస్త్ర పరిశోధన, ఎరువుల వాడకంపై పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు వారి పరిశోధన కేంద్రం నుంచి 14 రకాల వరి వంగడాలను ఉత్పత్తి చేసినట్లు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కృష్ణవేణి కలెక్టర్ కు వివరించారు. వివిధ రకాల వరి విత్తనాలను ఇక్కడి నుంచి పరిశోధించి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. నల్ల వరి, ఎర్ర వరి పంట రకాలను ఇక్కడే ఉత్పత్తి చేశామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గతంలో జరిగిన పరిశోధన వివరాలపై ఆరా తీశారు. ల్యాబ్ జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. క్షేత్రంలో వరి వంగడాలను ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పెద్దలు బ్యాంకు బ్యాలెన్స్ పెంచుకునేందుకే

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ - వైసీపీ ఇంచార్జి అశోక్ కుమార్





పెన్ పవర్, డిసెంబర్ 10, అద్దంకి : మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రానికి పంపించే కార్యక్రమానికి సంబంధించిన ర్యాలీ లో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్,,అద్దంకి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కర్నేటి వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జి చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల సేకరణలో భాగంగా అద్దం కి పట్టణంలో వైఎస్ఆర్ సీపీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బ్యాంకు బ్యాలెన్స్ పెంచుకునేందుకు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేం దుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 17 మెడికల్ కాలేజీలకు గాను ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగ తా కాలేజీలను కూడా పూర్తి చేస్తే తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ జరుగుతున్నదని, ఈనెల 17వ తేదీన కోటి సంతకాలను గవర్నర్ కు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. అద్దంకి వైఎస్ఆర్సీపీ కార్యాలయం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలుతో భారీ ర్యాలీగా బయలుదేరి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి , అమరజీవి పొట్టి శ్రీరాములు , భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ పట్టణ అధ్యక్షులు కాకాని రాధ కృష్ణ మూర్తి, గడ్డం నర్సిరెడ్డి, రైతు విభాగం సభ్యులు కేసరి చెన్నారెడ్డి,వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నా

## లక్ష్మీపురం గ్రామంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం



పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 10: - - మండల కేంద్రమైనకారంపూడి మండలం లక్ష్మీపురం గ్రామంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది. గ్రామంలో సుమారు 46 దూడలకు, 100 పడ్డలకు గొంతువాపు వ్యాధి టీకాలు నిర్వహించినట్లుగా మండల ఇన్చార్జి పశు వైద్యులు డి.దిలీప్ తెలియజేశారు. అలానే గ్రామంలో పశువులకు వైద్యం నిర్వహించి 15 ఆవులు, 35 గేదెలను పరీక్షించి మందులు కూడా పంపిణీ చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సంగం డైరీ డా. నేలపాటి శివ రామ కృష్ణ గారు,1962 అంబులెన్సు డా. జె. ఫనెంద్ర, వున్నం ముక్కంటి, బొంతు సంజీవ రెడ్డి, గుదబండ వెంకట రెడ్డి పశువైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భవన అనుమతి పథకం ను పట్టణ ప్రజలందరూ వినియోగించుకోవాలి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 10 :చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 225, తేదీ 12.11.2025 ప్రకారం, ప్రజలకు మరో ముఖ్యమైన అవకాశం "భవన అనుమతి పథకం" రూపంలో కల్పించబడిందిమీరు మీ ఇంటి నిర్మాణం కోసం పురపాలక సంఘం నుండి అనుమతి తీసుకోకుండానే భవనం నిర్మించారా? లేదా, తీసుకున్న అనుమతి పట్టికకు విరుద్ధంగా మీ ఇంటిని నిర్మించారా? అలాంటి వారు ఈ భవన అనుమతి పథకం ద్వారా తమ నిర్మాణ సంబంధిత ఇబ్బందులను సులభంగా నివారించుకోవచ్చుఈ పథకం ద్వారా మీరు పొందే లాభాలు మీ ఇంటి పన్నులో ఉన్న అపరాధ రుసుముల నుంచి విముక్తి లభిస్తుంది , బ్యాంకుల నుండి గృహ రుణాలు పొందే అవకాశం ఉల్లంఘనలను చట్టబద్ధంగా సరిచేసుకునే వీలుంటుం అయితే, ఈ భవన అనుమతి పథకాన్ని నిర్ణీత గడువులోపు వినియోగించుకోని పక్షంలో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా నిర్మించిన భవనాలను కూల్చివేయడం, ఇంటికి ఉన్న నీటి కనెక్షన్‌ను తొలగించడం వంటి చర్యలు తీసుకోబడతాయి. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రజలు తప్పక వినియో గించుకొని తమ ఇంటి నిర్మాణ సమస్యలను పరిష్కరించుకోవాలని చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# దివ్యాంగుల కోసం ఇంద్రధనస్సు

**వరాలు ప్రకటించిన సీఎం చంద్రబాబు కి పాలాభిషేకం**

**డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం లో ఉత్సవాలు**

**పారా ఒలింపిక్స్ వికలాంగ క్రీడాకారులకు ప్రశంస పత్రాల**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 10 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల కోసం ఇంద్రధనస్సు అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో దివ్యాంగుల కోసం ఏడు వరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా విజువల్లి ఛాలెంజ్ యూత్ అసోసియేషన్ వారు, ఉమ్మడి కూటమి నాయకులు బుధవారం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సి.డబ్ల్యూ.ఎస్.ఎన్. (చిల్డ్రెన్ విత్ స్పెషల్ నీడ్స్) పారా ఒలంపిక్ క్రీడలు వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల ర్యాలీలో పాల్గొని, పారా ఒలంపిక్ క్రీడల్లో విజయం సాధించిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మ్యాజిక్ షోలు నిర్వహించారు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగ సోదర సోదరీమణుల కోసం ఇంద్రధనస్సు పేరిట ఏడు అమూల్యమైన వరాలను ప్రకటించారన్నారు. ఇవి కేవలం ప్రకటనలు మాత్రమే కాదు, ఆచరణలో పెట్టే దృఢ సంకల్పం ఉన్న హామీలు అని అన్నారు. 1. ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100% ఉచిత ప్రయాణం %-% ఇకపై ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు అన్నారు. 2. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో దివ్యాంగులకు నామినేటెడ్ స్థానాలు, ఎన్నికల్లో ఓడిపోయినా ఎగ్జిక్యూటివ్ సభ్యత్వం %-% మీ గొంతుక నేరుగా అధికారంలో ఉంటుందన్నారు. 3. గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఆర్థిక సబ్సిడీ పథకాలు దివ్యాంగులకు తిరిగి ప్రవేశపెట్టడం %-% మీ వ్యాపారం, మీ ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. 4. డీఎస్సీ, క్రీడల్లో ప్రత్యేక అవకాశాలు, ప్రత్యేక శిక్షణ కేంద్రాలు %-% మీ ప్రతిభను ప్రపంచం చూడాలన్నారు. 5. ప్రభుత్వ ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే దివ్యాంగులకు కేటాయింపు %-% మీ అవసరాలకు అనుగుణంగా ఇంటి నిర్మాణం జరుగుతుంది అన్నారు. 6. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రౌండ్ ఫ్లోర్ సీటింగ్, ర్యాంపులు, లిఫ్టులు %-% మీకు అందుబాటులో ప్రభుత్వం ఉంటునన్నారు. 7. అమరావతిలో దివ్యాంగ్ భవన్ నిర్మాణం %-% ఇది మీ శిక్షణ, సంక్షేమం, ఉద్యోగాల కేంద్రంగా మారనుందన్నారు. ఈ ఏడు వరాలతో దేశంలోనే దివ్యాంగ సంక్షేమంలో ఏపీ అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. చంద్రబాబు దూరదృష్టికి, దివ్యాంగ సోదరుల పట్ల ఆయనకున్న గాఢమైన అభిమానానికి ఇదో నిదర్శనం. నరసరావుపేట నియోజకవర్గంలోనూ ఈ పథకాలు 100 శాతం అమలు అయ్యేలా నేను కంకణం కట్టుకుని పనిచేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు నాగసరపు సుబ్బరాయగుప్తా, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జనసేన నాయకుడు ప్రెస్ పూర్ణ ఆధ్వర్యంలో న్యాయవాది నాంచారయ్య నాయుడుకు ఘన సన్మానం.



పెన్ పవర్ చల్లపల్లి డిసెంబర్10:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ కు హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైన ప్రముఖ న్యాయవాది, జనసేన పార్టీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడును జన సైనికులు అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్ ( ప్రెస్ పూర్ణ ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుచల్లపల్లిలో మచిలీపట్నం రోడ్డులో గల ఏటీఎం సెంటర్లో బుధవారం సాయంత్రం నాంచారయ్య నాయుడును తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కైతేపల్లి దాస్ అధ్యక్షతన కూటమి పార్టీలకు చెందిన శ్రేణులు ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా పలువురు నేతలు నాంచారయ్య నాయుడును పూలమాలలు, పూల బొకేలు అందించి, దుశాలువాతో ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా కైతేపల్లి దాస్, న్యాయవాది మారం సరస్వతి లు నాంచారయ్య నాయుడు సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ, నాటక అకాడమీ రాష్ట్ర డైరెక్టర్, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న, మడమల రంజిత్ కుమార్, నల్లమోతు వీరయ్య, గోళ్ళ ప్రసాద్, తోట మురళి, తోట రాంప్రసాద్, రావి రాజు, బావిశెట్టి కనకదుర్గ, మాతూరి వెంకట సుబ్బారావు, ఆకుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలి

**పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 10 : పల్నాడు జిల్లాలో బుధవారం పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహం కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలకు అందించే వివిధ రాయితీలకు సంబంధించి వచ్చిన 96 క్లెయిమ్‌లలో 95 క్లెయిమ్‌లను ఆమోదించి మొత్తం రూ. 8.68 కోట్ల రాయితీలను మంజూరు చేశారు.సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన అనుమతుల దరఖాస్తులను (సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్) గడువు కోసం వేచి ఉండకుండా, వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ అన్ని శాఖాధిప తులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం (నరసరావుపేట)ను ఆర్ఏఎంపీ (రూరల్ ఆర్టిసాన్ మార్కెటింగ్ ప్రమోషన్) పథకం కింద 9 రకాల హస్తకళా ఉత్పత్తులను జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రదర్శన-అమ్మకాల కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ జిల్లా పరిశ్రమల అధికారికి ఆదేశించారు. పీఎంఈజీపీ (ప్రధాన మంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రాం) పథకం కింద పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసిన అప్లికేషన్లను ఆలస్యం లేకుండా బ్యాంకులకు ఫార్వర్డ్ చేయాలని, అలాగే పీఎం విశ్వకర్మ యోజన కింద లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాంకులు త్వరగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలనే లక్ష్యంతో జిల్లా స్థాయిలో విస్తృత కార్యాచరణ రూపొందించాలని డీఆర్‌డీఏ పీడీ, మెప్మా పీడీ, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీరాణి, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట్రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి %ఽ% వ్యవస్థాపకశక్తి అధికారి తమ్మాజీ, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, ఏపీఐఐసీ నవీన్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు

## గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 10 :చిలకలూరిపేట: శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగుడ్ మార్నింగ్ చిలకలూరిపేట అనే కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల ర 9 వ వార్డులో క్లస్టర్, యూనిట్, అధ్యక్ష, కార్యదర్సులు, బూత్ కన్వీనర్ లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. పెద్ద సమస్యలు, అభివృద్ధి పనులు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు . మునిసిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా పుల్లారావు ఎవరిని ఎంపిక చేసినా ఈ సారీ విజయఢంకా మ్రోగించేలా ఇప్పటినుంచే కార్యక్రమాలు చేయాలనీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా, వార్డు అధ్యక్ష కార్యదర్సులు వెంటేష్, దాసు, బూత్ కన్వీనర్ లు సీతారామిరెడ్డి, వడాలసాంబశివరావు, ఫ్రాన్సిస్, వార్డు ఇంచార్జి రాయి పద్మ,కో క్లస్టర్ మండవ వెంకట్రావు, కో యూనిట్ ఒంటిపులి వెంకట్ , శిఖ నాగరాజు, చిన్ని, కనమర్లపూడి రమేష్, గట్టుపల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వెతిరేకంగా పట్టణంలో భారీ ర్యాలీ



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 10 : నరసరావుపేటలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం మరింత వేగం అందుకుంది. వైద్య విద్యను సామాన్యులకు అందుబాటులో ఉంచాలనే డిమాండ్‌తో ప్రజలలో నుంచి సేకరించిన 62,500 వినతిపత్రాలు బుధవారం నాడు పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శక్తివంతంగా సాగింది. నరసరావుపేట గుంటూరు రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయం నుండి వందలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో భారీగా కొనసాగింది. పట్టణమంతా ఉద్యమ జోష్ నిండిపోయింది. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగి, లింగంగుంట్లలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకుంది. అక్కడ ఈ వినతిపత్రాలను జిల్లా నాయకత్వానికి అధికారికంగా అందించారు. గోపిరెడ్డి మాట్లాడుతూ వైద్యరంగం ప్రజా ప్రయోజనాలకు సేవ చేయాల్సిన బాధ్యత ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని లాభాల కోసం విక్రయించవద్దని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజల ఆదరణ, పాల్గొనడం ఉద్యమానికి మరింత బలం చేకూర్చిందని, ప్రజా ప్రయోజనాల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకత్వం ప్రకటించింది

## పిన్నెల్లిని కలుసుకున్న కారంపూడి మండల వైసీపీ నాయకులు



కారంపూడి:నియోజకవర్గ కేంద్రమైన మాచర్లలో బుధవారం కోటి సంతకాల సేకరణ ప్రతుల తరలింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో కారంపూడి మండలనికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం, యువజన విభాగం మండల అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపి పంగులూరి. వెంకటనరసయ్య, పెద్దకొదమగుండ్ల మాజీ సర్పంచ్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, చిన్నకొదమగుండ్ల మాజీ సర్పంచ్ వీరరెడ్డి, మండల బీసీ నాయకులు వేముల. లింగయ్య, వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు జాన్ పాల్ నాయక్, యువజన విభాగం మండల కార్యదర్శి కోమెర. అంకారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొంత. విరాంజనేయులు, మండల వైసీపీ కార్యదర్శి చిలుకూరి. రవీంద్రరెడ్డి ,కిల్లా. కాశీ, మైనారిటీ నాయకులు ఆరిఫ్, సయ్యద్. సుభాని, ఒప్పిచర్ల శ్రీను తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు

## గురజాల డివిజన్ స్థాయిలో బాలల ఉత్సవం పోటీలోలి కబడ్డీ ప్రథమ స్థానం సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్



పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 10:: పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో స్థానిక సెయింట్ జోన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ బాల మహోత్సవం కార్యక్రమంలో జరిగిన ఆట పోటీలలో కబడ్డీలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. గురజాల డివిజన్ పరిధిలో బాల మహోత్సవంలో భాగంగా సోమ, మంగళ, బుధవారంలో జరిగిన డివిజన్ లెవల్లో 20 టీం పోటీ చేయగా సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియంహై స్కూల్ రెంట చింతల విద్యార్థులతో అండర్14 జూనియర్ కబడ్డీ పోటీల్లో సెయింట్ జోన్ ఇంగ్లీష్ హై స్కూల్ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ సిస్టర్ బినోమ ఎంతో సంతోషంగా ఉందని మీడియాకు తెలియజేసింది. ఈ సందర్భంగా స్కూల్ రెవరెండ్ ఫాదర్ మర్రి అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. విద్యతో పాటుక్రీడలను కూడా ప్రోత్సహించాలి అన్నారు. ఉందని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు

## భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం.

భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,10:భట్టిప్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11వ తేదీ జరుగుతున్నదని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని ఎస్ వెంకటరమణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం గం 2.30 లకు పరిషత్ సమావేశ హాలులో మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత కుమారి అధ్యక్షతన జరగనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని అధికారులు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు జడ్పిటిసి,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# జిల్లా పార్టీ కార్యాలయానికి కోటి సంతకాల సేకరణ పత్రాలు.

## జెండా ఊపి తరలించిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , డిసెంబర్ 10 :ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ పత్రాలను శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ,ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం,మరియు వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయానికి జండా ఊపి తరలించారు. ఈ కోటి సంతకాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షను, ముఖ్యంగా పేద విద్యార్థులు వైద్య సేవలు కోరుకునే సామాన్య ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నారనేదానికి ఈ కోటి సంతకాలే బలమైన సాక్ష్యం. ఈ సంతకాల పత్రాలను గవర్నర్ దృష్టికి వైయస్ఆర్సీపీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, తీసుకెళ్లన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకులు ఓదురు గిరిధర్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి,బర్రి సుదర్శన్ రెడ్డి, రత్నం రెడ్డి, సిరాజ్ భాష, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,వయ్యాల మనోహర్ రెడ్డి, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, గంగారి రమేష్,రేణిగుంట సర్పంచ్ నగేష్,ప్రభాకర్,మున్నా రాయల్, పటాన్ ఫరీద్,గోరా, సాగిర బి, పసల సుమతి, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, నివేత,రాణి,పర్వీన్, సరోజమ్మ,పులి రామచంద్ర, శ్రీవారి సురేష్, కొగిలి సుబ్రమణ్యం, మునిశేఖర్, పసలు కృష్ణయ్య, శివకుమార్ యాదవ్, అస్లాం, రంగయ్య, గఫూర్, ఫజల్, చింత రాజేంద్ర, చెంచయ్య నాయుడు, ఖదీర్, జీవీకే రెడ్డి,గాడిపాకుల కిరణ్, శ్రీరాముల్ రెడ్డి తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా



# నేషనల్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్ సాధించడం చాలా గొప్ప విషయం :షేక్ కరీముల్లా

శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్ 10 :కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాడీ బిల్డర్ షేక్ జావిద్ కు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా సాలువ తో సన్మానించి బాడీ బిల్డింగ్ లో ఫాదర్ ఆఫ్ ద బాడీ బిల్డింగ్ గా పేరు ప్రఖ్యాతలు తీసుకున్న ఆర్నాల్డ్ స్క్వార్జ్ నెగ్గర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల గోవా రాష్ట్రంలో జరిగిన,నేషనల్ నాచురల్ బాడీబిల్డింగ్ కాంపిటీషన్ ( ఐ.సి.ఎన్.గోవా సూపర్ షో) లో శ్రీకాళహస్తి కుమారస్వామి తిప్ప వాసి షేక్ జావిద్ పాల్గొని మొదటి ఈవెంట్ లోనే గోల్డ్ మెడల్ సాధించడం చాలా అభినందకరమైన విషయమని అన్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు దాదాపుగా వివిధ రాష్ట్రాల నుంచి 1000 కి మించి బాడీ బిల్డర్లు పాల్గొన్నారాని అందులో మన కాళహస్తి యువకుడు షేక్ జావీద్ గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణం అని చెప్పారు. అనంతరం రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్స్ ను సాధించాలని కోరారు. అదేవిధంగా అంతర్జాతీయ పోటీల్లో కూడా పాల్గొని మన భారతదేశం నుంచి గోల్డ్ మెడల్ ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## దీర్ఘకాలిక పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వండి

### కమిషనర్ ఎన్. మౌర్య.



తిరుపతి/ పెన్ పవర్/ డిసెంబర్ 10:నగరంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇచ్చి వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు తదితర అంశాలపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా వార్డుల పరిధిలో పన్నుల వసూళ్లపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలు వార్డుల్లో దీర్ఘకాలింగా ఉన్న పెండింగ్లో ఉన్న వాటిని గుర్తించి రెడ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అప్పటికి స్పందించని వారి కొళాయి, డైనేజీ కనెక్షన్లు కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తమ వార్డుల పరిధిలో అన్ని తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తుల బకాయిలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో పాటు అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో అందరూ సక్రమంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు ఉన్నా పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. పన్నులు వసూళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వివిధ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ రోడ్డు కు భూములు పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 10:తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు భవిష్యత్తు అవసరాలు మరియు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నగర చుట్టు ప్రక్కల ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రోడ్డు కు భూముల సర్వే నిర్వహించారుప్రస్తుతం తిరుపతికి విచ్చేస్తున్న వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి మాస్టర్ ప్లాన్ నిర్మించడం కోసం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా సిబ్బందితో కలిసి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నారుతుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా పరిధిలోని తిరుపతి రూరల్, చంద్రగిరి,ఆర్ సి పురం, రేణిగుంట, వడమాలపేట మండలాలను కలుపుతూ మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి తుడా సిబ్బందితో కలసి సర్వే చేస్తున్నారుఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ,ఈ ఈ,యస్ ఈ, ప్లానింగ్ అధికారి,తుడా అధికారులు పాల్గొన్నారు

## కోటిసంతకాల సేకరణ ప్రతుల వాహనాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వైసీపీ వ్యతిరేకం

పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు10,:మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం - కోటి సంతాకల సేకరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రజలని చైతన్యపరిచి వారి నుండి సేకరించిన 72వేల సంతకాల పత్రాలను పెట్టిన వాహానాన్ని పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్రాలయం నుండి మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ చిత్తూరు జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన రాష్ట్రంలో విద్య,వైద్యం ప్రజలకు అందు బాటులో ఉండాలి,కానీ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రయత్నం,ప్రజల డబ్బుతో,ప్రజల అవసరాల కోసం నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం ఎంతటి దుర్మార్గపు ఆలోచనో.. ప్రజలే ఈరోజు అవగాహన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ తప్పుడు నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు,యువత కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొనడం ఎంతో ఆశాజనకమైన విషయం.కోట్లాది మంది ప్రజల మాట వినకుండా, వారి భావాలను అర్థం చేసుకోకుండా పాలన చేయాలని ప్రయత్నించడం సిగ్గుమాలిన చర్య, ఈ సంతకాల శక్తితో అయినా చంద్రబాబు ఆలోచన మారాలి. ఈ పోరాటం రాజకీయ పోరాటం కాదు,ఇది విద్యాహక్కు కోసం, భవిష్యత్తు కోసం జరిపే మహోన్నత ఉద్యమం కూటమి ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాలను పునఃపరిశీలించాలి. ప్రజల ఆలోచనలకు గౌరవం ఇవ్వాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయకుండా ప్రజల కోసం నిలబెట్టాలి. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకలు వెంకటరెడ్డి యాదవ్ మరియు పలమనేరు నియోజకవర్గ నాయకులు హేమంత్ కుమార్ రెడ్డి,బాలాజీ నాయుడు,చెంగారెడ్డి,గంగవరం భాస్కర్ రెడ్డి, ప్రహ్లాద,బాగారెడ్డి అన్ని మండలాల వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు



## జిల్లాలో మిషన్ శక్తి అమలపై 22నుంచి 27 వరకు నియోజకవర్గ స్థాయిలో సమీక్ష

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, పెన్ పవర్ డిసెంబర్ 10: మహిళా భద్రత, రక్షణ మరియు సాధికారత కోసం జోక్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా మిషన్ మోడ్లో ఒక పథకం శక్తి మిషన్ ఈనెల 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిం చడం జరుగు తుందని అందుకు ఐసిడిఎస్, జిల్లా విద్యాశాఖ, వైద్యశాఖ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం సమయంలో స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి శక్తి మిషన్ టీమ్ మెంబర్లతో శక్తి మిషన్ అమలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ పి డి వెంకటేశ్వరి, డిఎంహెచ్వో సుధారాణి, డిఇఓ వరలక్ష్మి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమహిళల హక్కులు మరియు గౌరవాన్ని రక్షించే మరియు నిలబెట్టే మరియు వారికి అవసరమైన నైపుణ్యాలను సమకూర్చే మరియు వారి ముందుకు సాగడానికి వారిలో విశ్వాసాన్ని నింపే పర్యావరణ వ్యవస్థను సృష్టించే జీవిత చక్ర నిరంతర విధానాన్ని అవలంబించాలిపోలీసు అధికారులకు: మహిళలు, బాలలపై నేరాలలో 100% ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలి, రాజీలకు అవకాశం లేదు. ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా హెల్ప్ డెస్కులు పూర్తిస్థాయిలో పనిచేయాలి. పోక్సో, అత్యాచారం, గృహ హింస కేసులను వేగవంతం చేయాలి.

## ఇ-టీటీడీ పరిపాలన భవనంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 10చంద్రగిరి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి, 2021 వరదల్లో దెబ్బతిన్న నాలుగు వంతెనల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలి : ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు నియోజకవర్గంలోని యర్రవారిపాలెం, పాకాల, తిరుపతిరూరల్ మండలాలలోని ఆలయాలు అభివృద్ధికి ... ముళ్ళపూడి,పాడిపేట,రామాపురం, తనపల్లి వంతెనల పునర్నిర్మాణం కోసం టీటీడీ ఈవో గారిని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. నెరబైలు పంచాయితీలో వెలసిన తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం పునఃనిర్మాణ లో భాగంగా 22 కోట్ల రూపాయలను మంజూరు చేసిన టీటీడీ. మంజూరు చేసిన 22 కోట్ల రూపాయలను త్వరితగతిన అందించి ఆలయ అభివృద్ధికి సహకరించండి .శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న కోనేరుకు మరింత నిధులు మంజూరు చేయాలని కోరారు. చంద్రగిరి పట్టణంలో వెలసిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న కొండ చుట్టూకు టిటిడి తరపున నిధులు మంజూరు చేయాలని ఈవో గారిని కోరిన ఎమ్మెల్యే తిరుపతి రూరల్ మండలం పరిధిలోని వెలసిన వకుళమాత ఆలయంలో తెలంగాణ రాష్ట్రం బాసరలో సరస్వతి దేవి ఆలయంలో జరిగే చిన్న పిల్లలకు అక్షర భాస్యం ఎంత ముఖ్యమో అదే తరహాలో వకుళమాత ఆలయం లో నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కోరిన ఎమ్మెల్యే పాకాల మండలంలోని పలు ఆలయాల అభివృద్ధికి టీటీడీ నిధులు మంజూరు చేయాలని కోరారు శంకంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రహరీ గోడ మరియు వసతి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఊట్లవారిపల్లి శ్రీవల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి సహకరించాలని సామిరెడ్డి పల్లి గ్రామంలో అత్యంత పురాతనమైన 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ కోదండ రామస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ పునఃనిర్మానానికి టీటీడీ సహకారం అందించాలని ఈవో గారిని కోరిన ఎమ్మెల్యే పులివర్తి నాని

## గ్యాస్ బిల్ అమౌంటు కన్నా ఎక్కువగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం

### : జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య





తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 10: గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేసే గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య గ్యాస్ డీలర్లను హెచ్చరించారుబుధవారం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లాలోని గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐ వి ఆర్ ఎస్ పాజిటివ్ ప్రిస్క్రిప్షన్ సర్వే మీద మన జిల్లాలో 28 గ్యాస్ డీలర్ల పై ఎక్కువ పాజిటివ్ కాల్స్ వచ్చాయని అన్నారు. గ్యాస్ డీలర్లకు సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ చేసినప్పుడు గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేయుచున్నారని ఐవిఆర్ఎస్ రిపోర్ట్స్ లో పాజిటివ్గా వచ్చాయని, కావున మీ గ్యాస్ డెలివరీ బాయ్స్ కి నియమ నిబంధనలను పాటించేలా చూడాలన్నారు. ఇలాంటివి జిల్లాలో మరల పునరావృతం అయితే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు

# దీపక్ రెడ్డి అత్యుత్సాహం తలంటిన అధిష్టానం

**అనంతపురం, డిసెంబర్ 10, పెన్ పవర్:** జేసీ ప్రభాకర్ రెడ్డి అల్లుడు, టీడీపీ ఎమ్మెల్సీ గుణపాటి దీపక్ రెడ్డికి నోటి దూల ఎక్కువ. అందులోనూ ఆయన పార్టీలో మరింత పట్టు సంపాదించాలనుకున్నారేమో. చినబాబును లోకేశ్ ను ప్రసన్నం చేసుకోవాలన్న తపనతో అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. అయితే చివరకు దీపక్ రెడ్డికి పార్టీ నాయకత్వం తలంటాల్సి వచ్చింది. దీపక్ రెడ్డి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు. 2021లో అనంతపురం స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా టీడీపీ తరుపున ఎన్నికయ్యారు. దీపక్ రెడ్డి ఇంకా తన రాజకీయ భవిష్యత్ మెండుగా ఉండాలని భావించినట్లుంది. అందుకే జాతీయ మీడియాలో నారా లోకేశ్ ను ఒక రేంజ్ లో పొగిడేందుకు ప్రయత్నించి నవ్వుల పాలవ్వడమే కాకుండా నాయకత్వం ఆగ్రహానికి కూడా గురయ్యారు.ఒక జాతీయ మీడియా ఛానెల్ లో ఆయన ఇండిగో సంక్షోభం గురించి మాట్లాడుతూ అనవసరంగా నారా లోకేశ్ ప్రస్తావన తెచ్చారు. అర?బ్ గోస్వామి అడగక ముందే లోకేశ్ అంతా ఇండిగో సంక్షోభాన్ని మానటరింగ్ చేస్తున్నారంటూ గొప్పలు చెప్పే ప్రయత్నం చేశారు. అది వికటించింది. అసలు నారా లోకేశ్ ఇండిగో సంక్షోభం గురించి పట్టించుకోలేదు. అది ఆయన పని కూడా కాదు. లోకేశ్ అమెరికా, కెనడా పర్యటనకు వెళ్లిపోయారు. కానీ దీపక్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి నారా లోకేశ్ వార్ రూమ్ నుంచి ఇండిగో సంక్షోభం నుంచి బయటపడేయటానికి ప్రయత్నించారని అనడంతో అర?బ్ గోస్వామి దుమ్ము దులిపేశాడు. లోకేశ్ కు, టీడీపీకి సివిల్ ఏవియేషన్ తో ఏం సంబంధమని ప్రశ్నించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.ఇక ఈ క్లిప్పింగ్ లను పట్టుకుని వైసీపీ నేతలు ఒక ఆటాడుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా రంగంలోకి దిగారు. ఇండిగో సంక్షోభం కేంద్ర ప్రభుత్వం చూసుకుంటుందని చంద్రబాబు తెలిపారు. ఇండిగో ప్రమాణాలను పాటించలేదని, అందువల్లనే ప్రయాణికులకు అసౌకర్యం కలిగిందని చంద్రబాబు తెలిపారు. తమకు దానితో సంబంధం లేదని తేల్చి చెప్పి నష్ట నివారణ చర్యలు చంద్రబాబు స్వయంగా చేపట్టారు. ఇండిగో సంక్షోభం అంతర్గత విషయమని చంద్రబాబు తేల్చిచెప్పారు. జాతీయ మీడియాలో పార్టీతో పాటు లోకేశ్ పై కూడా విమర్శలు పెద్దయెత్తున రావడంతో దీపక్ రెడ్డికి గట్టిగానే అక్షింతలు పడ్డాయని తెలిసింది. తెలిసి, తెలయకుండా జాతీయ మీడియా ఎదుట మాట్లాడవద్దని, పార్టీ పరువును తీయవద్దంటూ పార్టీ అగ్రనేతలు క్లాస్ పీకినట్లు సమాచారం

# ఒంటిమిట్ట రామాలయానికి మహర్ధశ

**కడప, డిసెంబర్ 10, పెన్ పవర్:** పురాతన ప్రాశస్త్యం ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ కీలక నిర?యం తీసుకుంది. వచ్చే 50 ఏళ్లకు సరిపడేలా పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందించనుంది. ఈ మేరకు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు.ఇదే అంశంపై టీటీడీ ఈవో సింఘాల్ అధికారులతో తాజాగా సమీక్షించారు. ఈ సందరరేగా ఈవో మాట్లాడుతూ%ౌ%. వచ్చే 50 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఆరోజు నాటికి భక్తులు రోజుకు ఎంత మంది రావొచ్చు%ౌ%? ఆలయ పరిసరాలు ఎలా ఉండాలి, భక్తులకు సరిపడేలా మౌలిక సదుపాయాలు, వసతి, రవాణా, చారిత్రక నేపథ్యం ఉట్టిపడేలా, ఆధ్యాత్మికత, మరింతగా భక్తులు వచ్చేలా ముందస్తు ప్రణాళికలతో మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం కల్యాణకట్ట, పుష్కరిణి, నక్షత్ర వనాలు, గార్డెనింగ్, పచ్చదనం, ఆధ్యాత్మిక చిహ్నాలు, శ్రీ కోదండరామ స్వామి ప్రాశస్త్యం నవతరానికి అందించేలా మ్యూజియమ్, ఉద్యానవనాలు ఏర్పాటవుతాయి. సాంకేతికతను జోడించి డిజిటల్ స్క్రీన్స్ హనుమంతుడి సేవా నిరతి, సాంస్కృతిక కళామందిరం, లైటింగ్, తోరణాలు, చెరువులో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం, నాలుగు మాడ వీధుల అభివృద్ధి, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సూచించారుమాస్టర్ ప్లాన్ రూపకల్పనలో టీటీడీ విజిలెన్స్, అటవీశాఖ, అన్నదానం, గార్డెనింగ్, ఎలక్ట్రికల్ తదితర శాఖల అధికారులను భాగస్వామ్యం చేసి ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందరరేగా విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ డా. అనిల్ కుమార్ మాస్టర్ ప్లాన్ కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# సిటీలో 1500 కి.మీ. మేర 'పీపుల్ ఫస్ట్ కారిడార్లు'

**హైదరాబాద్, డిసెంబర్ 10, పెన్ పవర్:** హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 'విజన్-2047'తో దూసుకుపోతోంది. మెరుగైన రవాణా, పారిశ్రామిక అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణ, పౌర సౌకర్యాలు, పచ్చదనం పెంపు వంటి అంశాలపై దృష్టి సారించారు. మూసీ నదిని సుందరీకరించి 24 గంటల తాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. హైదరాబాద్‌ను ఆవిష్కరణలకు, పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజన్-2047 పేరుతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలపడానికి బృహత్తర ప్రణాళికను రూపొందించింది. దేశంలోనే కాదు, ప్రపంచంలోని పది అగ్రగామి ఆవిష్కరణలకు, పెట్టుబడులకు, అత్యుత్తమ జీవన ప్రమాణాలకు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్నది విజన్ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యం. కోర్ అర్బన్ రీజియన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికలను ప్రభుత్వం నిర్దేశించింది. ఈ విజన్ ప్రధానంగా మొబిలిటీ, పారిశ్రామిక అభివృద్ధి, వారసత్వ సంపద, పౌర సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు కీలక స్తంభాలపై ఆధారపడి ఉంది.నగర భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో సమీకృత రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నారు. మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులను అనుసంధానించడం ద్వారా ప్రజలకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం కామన్ మొబిలిటీ కార్డును అందుబాటులోకి తీసుకురానున్నారు. అంతేకాక, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రత్యేక మార్గాల్లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (బీఆర్‌టీఎస్) ను ఏర్పాటు చేయనున్నారు. ప్రజారవాణాను ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించడం ద్వారా శివారు ప్రాంతాల ప్రజలకు సౌలభ్యం కల్పించనున్నారు. ముఖ్యంగా, రవాణా ఆధారిత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజారవాణా మార్గాల నుంచి కేవలం 15 నిమిషాల్లో చేరుకునే దూరంలో నిర్మించే కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, నివాసాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించనుంది.నగరంలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి 1,000 కి.మీ. వాకింగ్, సైక్లింగ్ కారిడార్లు, పాదచారుల కోసం అంతరాయాలు లేని పాదబాటలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, స్కైవాక్‌లను నిర్మించనున్నారు. నగరవ్యాప్తంగా 1500 కి.మీ. మేర 'పీపుల్ ఫస్ట్ కారిడార్ల'ను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ రద్దీ లేని, సురక్షితమైన వీధులను డిజైన్ చేయనున్నారు. ఓఆర్‌ఆర్ లోపల ఉన్న పారిశ్రామిక భూములను బహుళ వినియోగానికి అనువుగా అభివృద్ధి చేయడానికి బ్లౌన్‌ఫీల్డ్ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నారు. పర్యాటక రంగ అభివృద్ధి లక్ష్యంగా వారసత్వ సంపద సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. పాతబస్తీకి యునెస్కో వరల్డ్ హెరిటేజ్ హోదా సాధించడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. 100 పార్కులను, ప్లాజాలను సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్ది, భారీ ఈవెంట్లకు వేదికలుగా మారుస్తారు. నైట్ ఎకానమీని పెంచడానికి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్స్, జలాశయాల వద్ద, ఐటీ కారిడార్లలో 24 గంటలు పనిచేసేలా హ్యాకర్స్ సెంటర్స్ 2.0 మరియు ఆధునిక మార్కెట్లను ఏర్పాటు చేయనున్నారు.పర్యావరణ స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లూ-గ్రీన్ హైదరాబాద్- 2047 పేరుతో ప్రత్యేక ప్రణాళికను అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా మూసీ నదిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేపడతారు. పశ్చిమం నుంచి తూర్పు వరకు 35-40 కి.మీ. పొడవునా నడక మార్గాలు, వాటర్ ట్యాక్సీ డాక్స్, జెట్టీలు, వంతెనలు, వ్యూయింగ్ డెక్‌లతో సుందరీకరణ చేపట్టనున్నారు. 100 చెరువులను సుందరీకరించడంతో పాటు హుస్సేన్‌సాగర్ 2.0 ద్వారా దానిని మరింత అభివృద్ధి చేస్తారు. జలాశయాల వద్ద సైక్లింగ్, వాకింగ్ లూప్స్, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, రెయిన్ గార్డెన్స్ ఏర్పాటు చేస్తారు. 1500 కి.మీ. అర్బన్ ఫారెస్ట్ బ్లాక్స్, స్ట్రీట్ కనోపీ, నడక మార్గాలు ఏర్పాటు చేయడం ద్వారా నగరంలో పచ్చదనాన్ని పెంచుతారు. ఈ విజన్‌లో అత్యంత ముఖ్యమైన అంశం ఏంటంటే, ప్రజలకు 24 గంటలూ తాగునీరు సరఫరా చేసే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది.

# ఇంకా పదవెప్పుడు

**విజయవాడ, డిసెంబర్ 10, పెన్ పవర్:**
మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రి పదవి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి ఏడాది అయింది. పోయిన సంవత్సరం సరిగ్గా ఇదే రోజున అంటే 09.12.2024 న ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో పార్టీ అధికారిక లెటర్ హెడ్ పై ఈ ప్రకటన చేశారు. అప్పటికి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి టీడీపీ, ఒకటి జనసేన, మరొకటి బీజేపీ తీసుకుంటాయని ప్రచారం జరిగింది. వాటిలో టీడీపీ నుండి బీద మస్తాన్ రావు, బీజేపీ నుండి %=%. కృష?య్య, జనసేన నుండి కొణిదెల నాగబాబు అని అందరూ ఫిక్స్ అయ్యారు.అనూహ్యంగా టీడీపీ నుండి మరోపేరు సాన సతీష్ పేరు సీన్ లోకి రావడం తో టీడీపీ రెండు ఎంపీ స్థానాలు తీసుకొంది. సాన సతీష్ రాజ్యసభ సీటు వెనుకాల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆశీస్సులు ఉన్నాయన్న ప్రచారం గుప్పుమంది. జగన్ హయాంలో చంద్రబాబు జైలు కి వెళ్ళినప్పుడు ఢిల్లీ వ్యవహారాల్లో లోకేష్ కి అండగా సాన సతీష్ ఉన్నారని అందుకే ఆయనకీ ఆ పదవి దక్కింది అని టీడీపీ లో చాలామంది గుసగుసలాడారు. ఇక నాగబాబు కి రాజ్యసభ సీటు ఖాళీ లేకపోవడం తో ఆయనను మంత్రిమండలి లోనికి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లిఖిత పూర్వకం గా ప్రకటించారు. అయితే అది ఇప్పటికీ ఆచరణ లోనికి మాత్రం రాలేదు2019-24 మధ్యలో జనసేన లో నాగబాబు కీలక పాత్ర పోషించారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుండి ఎంపీ గా పోటీ చేసి అప్పటి వైసీపీ ఎంపీ అభ్యర్థి రఘు రామ కృష?ం రాజు చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా 2024 వరకూ పార్టీ తరపున కీలకం గా ఉంటూ వచ్చారు. 2024, ఎన్నికల్లో నరసాపురం నుండి పోటీ చేద్దాం అనుకుంటే అది కూటమి కోసం త్యాగం చెయ్యాల్సి వచ్చింది. అనకాపల్లి నుండి పోటీ అనుకున్నా చివరి క్షణం లో అది బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ కోసం వదిలిపెట్టాల్సి వచ్చింది. మధ్యలో ఎమ్మెల్యే గా పోటీ చేద్దాం అనుకున్నా అదికూడా కుదరలేదు. దానితో రాజ్యసభ కు పంపుదామని పవన్ భావించారు. కానీ అదికూడా సాన సతీష్ కోసం వదలాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా నాగబాబుకి హ్యాండ్ ఇస్తూ ఉండడం పై అభిమానుల్లో ఏర్పడ్డ అసంత ృప్తి ని చల్లార్చడానికి ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన లో భాగం గానే నాగబాబు కి మంత్రి పదవి అంటూ చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. కానీ ఏడాది దాటినా అది ప్రకటన లానే ఉండిపోయింది. అయితే ఆయన్ను ఎమ్మెల్సీ ని చేసి శాసన మండలి కి పంపారు.ఏపీ



క్యాబినెట్ లో ప్రస్తుతం ఒక్క ఖాళీనే ఉంది. దానిని నాగబాబు తో భర్తీ చెయ్యాలని చంద్రబాబు అనుకున్నా చివరి నిముషం లో జన సేనాని పవన్ కళ్యాణ్ పునరాలోచన లో పడ్డారని జనసేన వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే జనసేన నుండి పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ మంత్రులు గా ఉన్నారు. వీరిలో పవన్, దుర్గేష్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇప్పుడు నాగబాబు కి మంత్రి పదవి అంటే ఉన్న నాలుగు మంత్రి పదవుల్లో మూడు ఒకే సామాజిక వర్గానికి ఇచ్చినట్టు అవుతుంది. దానివల్ల జనసేన కు పూర్తిగా కులముద్ర పడిపోయే అవకాశం ఉంటుందని ప్రత్యర్థులకు ఆ అవకాశం ఇవ్వడం ఎందుకు అనేది పవన్ కళ్యాణ్ ఆలోచన గా చెబుతుంటారు ఎనలిస్ట్ లు.ఒకానొక సందర్భంలో పవన్ కూడా ఇండైరెక్ట్ గా ఇదే మాట చెప్పే ప్రయత్నం కూడా చేశారు. దానితో నాగబాబుకు మంత్రి పదవి అనేది రియాలిటీ కి దూరంగా ఉండిపోయింది. మరి త్వరలో జరుగబోతోందిఅని ప్రచారం లో ఉన్న మంత్రి మండలి పునర్వవస్థీకరణ లో అన్నా నాగబాబు కి మంత్రి పదవి లభిస్తుందా లేదా అన్నది ఏపీ పాలిటిక్స్ లో ఆసక్తి కర చర్చ లా మారింది.

# నో హెల్మెట్, నో పెట్రోల్

**తిరుపతి, డిసెంబర్ 10, పెన్ పవర్:**
తిరుపతిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు డిసెంబర్ 15 నుండి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి జిల్లా పోలీసులు 'నో హెల్మెట్%--%నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేయనున్నారు.జాతీయ రోడ్డు ప్రమాదాల డేటా ప్రకారం దాదాపు 45 శాతం ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనదారుల వల్లే సంభవిస్తున్నాయని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ఈ మరణాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు. వాహనదారుడు, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్లు సరిగ్గా ధరిస్తే ఇలాంటి మరణాలలో 40 శాతం నివారించవచ్చని ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు కుటుంబంపై మానసికం గానే కాకుండా ఆర్థిక భారాన్ని కూడా కలిగిస్తాయన్నారు. దీనికి సంబంధించి, తిరుపతి జిల్లా పోలీసులు జిల్లా అంతటా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. ఇవి డిసెంబర్ 15 వరకు కొనసాగుతాయి.ప్రజలు ఈ నియమాన్ని అర్థం చేసుకోవడానికి, పాటించడానికి మేం తగినంత సమయం ఇస్తున్నాం. రైడర్, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి. డిసెంబర్ 15 తర్వాత, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.' అని ఎస్పీ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ పంపుల యజమానులకు ఈ అమలు ప్రణాళిక గురించి ఇప్పటికే సమాచారం అందించారు తిరుపతి




పోలీసులు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని, ఈ మేరకు పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఏపీలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. నవంబర్ 5వ తేదీ దాకా సగటున రోజుకు 50 ప్రమాదాలు జరగ్గా.. అందులో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. 53 మంది వరకు క్షతగాత్రులు అవుతున్నారు. వాహనాలు అతివేగంగా వెళ్లడం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో అధిక ప్రమాదాలు ఉన్నాయి. క్లిష్టమైన జిల్లాలుగా కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ గుర్తించింది.మరోవైపు ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో సుమారు 400 మంది ప్రాణాలు కోల్పోయారు. 200 మందిలోపు మరణాలు, జరిగిన జిల్లాల లిస్టులో విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి.

# పెమ్మసాని కొత్త రికార్డ్

**గుంటూరు, డిసెంబర్ 10, పెన్ పవర్:**
జూన్‌లో మోడీ 3.0 ప్రభుత్వంలోని కొత్త మంత్రుల్లో ఆస్తుల పరంగా అతి ధనవంతుడిగా నిలిచిన వ్యక్తి గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అనే సంగతి తెలిసిందే. ఆయన వెల్లడించిన రూ.5,705 కోట్ల ఆస్తులు అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పెమ్మసాని మరో విశిష్ట రికార్డు సొంతం చేసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 25 మంది ఎంపీల పనితీరును పరిశీలించిన ఒక తాజా సర్వేలో పెమ్మసాని 8.9 స్కోర్ సాధించి మొదటి స్థానంలో నిలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కొత్తగా ఎన్నికైన ఎంపీగా, తొలి పదవీకాలంలోనే కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి ఇంత మంచి పనితీరు ప్రదర్శించడం ఆశ్చర్యంగా భావిస్తున్నారు.బుర్రిపాలెం లో జన్మించిన పెమ్మసాని ఉస్మానియా యూనివర్సిటీ లో వైద్య విద్య పూర్తిచేసుకుని అమెరికాకు వెళ్లారు. అక్కడ 'యూ వరల్డ్' అనే అంతర్జాతీయ స్థాయి వైద్య విద్యా సంస్థను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు మార్గదర్శకుడయ్యారు. 2024 సాధారణ ఎన్నికల సమయంలో అమెరికాలోని స్థిరమైన కెరీర్‌ను విడిచి భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం.గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన 3,44,695 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి కొత్త రికార్డు సృష్టించారు. రాజకీయాల్లో కొత్త అయినప్పటికీ ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్లమెంటరీ బాధ్యతలు ఇవన్నిట్లోనూ ఆయన చూపుతున్న నిబద్ధతే ఈ రికార్డు సాధించే కారణమని విశ్లేషకుల అభిప్రాయం.ఇక అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరు ఎంపీ పరిధిలో ఉండటం వల్ల అక్కడి రైతులకు



బలమైన మద్దతు అవసరం. ఈ నేపథ్యంలో పెమ్మసాని తరచూ స్థానిక రైతులతో సమావేశమై, వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. తన ప్రాంత ప్రజల పట్ల ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా వ్యవహరించడం ఆయనకు మంచి గుర్తింపు తెచ్చింది.అదనంగా, పార్లమెంట్ తొలి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలు మొత్తం 1,576 ప్రశ్నలను లేవనెత్తగా, అందులో 1,081 ప్రశ్నలు టీడీపీ ఎంపీల నుంచే రావడం గమనార్హం. సగటున ప్రతి టీడీపీ ఎంపీ 77.2 ప్రశ్నలు అడగడం, జాతీయ సగటు 46.8 కంటే చాలా ఎక్కువ. ఈ సంఖ్యలు తమ పనితీరుతో టీడీపీ ఎంపీలు ఎంత చురుకుగా ఉన్నారనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ సమష్టి కృషిలో పెమ్మసాని చంద్రశేఖర్ ముందంజలో నిలవడం సహజమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజాసేవను రాజకీయాల కంటే ముందుగా పెట్టే నాయకత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టిందనే విషయం ఇప్పుడు మరింత స్పష్టమవుతోంది.

# వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్, కోహ్లీల హవా..
# టాప్-5లో ముగ్గురు భారత క్రికెటర్లు

### నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్న హిట్‌మ్యాన్
### రెండు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకుకు కోహ్లీ
### ఐదో స్థానంలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సత్తా చాటారు. బ్యాటింగ్ విభాగంలో వీరిద్దరూ వరుసగా తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ అనంతరం కెరీర్‌లో తొలిసారి నంబర్‌వన్ ర్యాంకు అందుకున్న రోహిత్ శర్మ.. తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మరోవైపు ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో అదుతే ఫామ్ ప్రదర్శించిన విరాట్ కోహ్లీ రెండు స్థానాలు మెరుగుపరుచుకున్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొత్తం 302 పరుగులు సాధించాడు. సిరీస్ ఆసాంతం నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకున్న కోహ్లీ రెండో ర్యాంకుకు ఎగబాకాడు.ఇదే జాబితాలో భారత వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో టాప్–5లో ముగ్గురు భారత బ్యాటర్లు ఉండటం విశేషం. ఇది వన్డే ఫార్మాట్‌లో భారత బ్యాటింగ్ ఆధిపత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# సౌతాఫ్రికాతో రెండో టీ20.. టీమిండియా ప్లేయింగ్ 11లో ఆ ఒక్క మార్పు చేయాలంటూ ఫ్యాన్స్ డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య గురువారం (డిసెంబర్ 11) రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. చండీగఢ్ వేదికగా ముల్లన్‌పూర్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది. పూర్తిగా బ్యాటింగ్ ట్రాక్ కావడంతో ఈ మ్యాచ్ లో పరుగుల వరద ఖాయంగా కనిపిస్తోంది. తొలి టీ20లో గెలిచి భారత జట్టు ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంటే.. సౌతాఫ్రికా భారీ ఓటమి నుంచి త్వరగా బయటకు వచ్చి టీమిండియా ఓడించాలనే ఆలోచనలో ఉంది. సూర్య సేన హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. సాయంత్రం 7:00 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతోంది. స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ లో లైవ్ టెలికాస్టింగ్.. జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ చూడొచ్చు.

తొలి టీ20లో గెలిచిన టీమిండియా టీమిండియా రెండో టీ20లో ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగనుంది. గెలిచిన జట్టులో ఎలాంటి మార్పులు చేయాలనుకోవడం లేదు. ప్లేయింగ్ 11లో క్రికెట్ ఫ్యాన్స్ మాత్రం ఒక మార్పు చేయాలని కోరుకుంటున్నారు. ఓపెనర్ శుభమాన్ గిల్ స్థానంలో సంజు శాంసన్ కు అవకాశమివ్వాలని నెటిజన్స్ డిమాండ్ చేస్తున్నారు. గిల్ ప్రస్తుతం టీమిండియా టీ20 వైస్ కెప్టెన్. రెండో టీ20లో ఆడడం పక్కా. కానీ నెటిజన్స్ మాత్రం శుభమాన్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. శాంసన్ ఓపెనర్ గా అర్హుడని.. ఫామ్ లో లేని గిల్ ని జట్టులో కొనసాగించడం అనవసరం అని భావిస్తున్నారు.

**నిరాశపరుస్తున్న గిల్:**

టీ20 వైస్ కెప్టెన్ గా కొనసాగుతున్న శుభ్‌మన్ గిల్ ఫామ్ ఇండియాను కలవరపెడుతోంది. ఆసియా కప్ నుంచి గమనిస్తే గిల్ ఒక్కసారి కూడా హాఫ్ సెంచరీ మార్క్ అందుకోలేకపోయారు. కాన్‌బెరాలో తొలి టీ20లో మాత్రమే కెప్టెన్ సూర్యతో కలిసి కాస్త మెప్పించాడు. ఆ తర్వాత నాలుగో వన్డేలో 46 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో కేవలం 4 పరుగులే చేసి పెవిలియన్ కు చేరాడు. అడపాదడపా ఇన్నింగ్స్ లు తప్పితే గిల్ పెద్దగా రాణించడం లేదు. గిల్ చివరి 13 ఇన్నింగ్స్ లు చూసుకుంటే 20(9), 10(7), 5(8), 47(28), 29(19), 4(3), 12(10), 37ి(20), 5(10), 15(12), 46(40), 29(16), 4(2) ఇలా ఉన్నాయి. కేవలం 3 సార్లు మాత్రమే 30 పరుగుల మార్క్ అందుకున్నాడు. దీంతో గిల్ స్థానంలో శాంసన్ కు ఛాన్స్ ఇవ్వాలనే డిమాండ్స్ గట్టిగా వినిపిస్తున్నాయి.

# జట్టుకు భారంగా కెప్టెన్: ఐపీఎల్‌లో ఆల్ టైమ్ రికార్డ్.. టీమిండియాలో అట్టర్ ఫ్లాప్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20లో భారీ విజయాన్ని అందుకొని టీమిండియా అదిరిపోయే బోణీ కొట్టింది. చేసింది 175 పరుగులే అయినా 101 పరుగుల తేడాతోసఫారీలను చిత్తు చేసి ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. ఇరు జట్ల మధ్య గురువారం (డిసెంబర్ 11) రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది. చండీగఢ్ వేదికగా ముల్లన్‌పూర్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది. సాయంత్రం 7:00 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతోంది. ఈ మ్యాచ్ కు ముందు టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. సూర్య పేలవ ఫామ్ ఇందుకు కారణం.టీ20 స్పెషలిస్ట్ గా.. విధ్వంసకర ఆటగాడిగా పేరున్న సూర్య ఫామ్ లేకపోవడం భారత జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. భారత జట్టు టీ20జట్టు కెప్టెన్సీ అప్పగించిన దగ్గర నుంచి సూర్య బ్యాటింగ్ లో పెద్దగా రాణించడం లేదు. ఎప్పుడో ఒకసారి మెరుస్తున్నా నిలకడగా రాణించడంలో విఫలమవుతున్నాడు. జట్టు విజయాలు సాధిస్తున్నా.. ఈ టీమిండియా కెప్టెన్ ఫామ్ పై ఆందోళన అలాగే ఉంది. ఆసియా కప్ లో ఘోరంగా విఫలమైన సూర్య.. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్ లోనూ తన చెత్త ఫామ్ కొనసాగించాడు. మంగళవారం (డిసెంబర్ 9) సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లోనూ 12 పరుగులే చేసి నిరాశపరిచాడు. 2025లో సూర్య టీ20 గణాంకాలు ఘోరంగా ఉన్నాయి. ఆడిన 16 ఇన్నింగ్స్ ల్లో ఒక్క మ్యాచ్ లో కూడా హాఫ్ సెంచరీ మార్క్ అందుకోలేకపోయాడు. వీటిలో మూడు డకౌట్ లు ఉన్నాయి. నాలుగు సార్లు సింగిల్ డిజిట్ కే ఔటయ్యాడు. యావరేజ్ కేవలం 15 మాత్రమే ఉంది. కెప్టెన్ గా విజయాలు సాధిస్తున్నా.. బ్యాటింగ్ లో నిరాశపరుస్తున్నాడు. దీంతో రెండో టీ20లో సూర్య ఫామ్ లోకి రావాలని నెటిజన్స్ కోరుకుంటున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ లో సూర్య అదరగొట్టాడు. ముంబై ఇండియన్స్ తరపున ఆడుతూ వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశాడు. పొట్టి ఫార్మాట్?లో వరుసగా 14 సార్లు 25 ప్లస్ స్కోర్ చేసిన తొలి బ్యాటర్?గా చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డ్ దక్షిణాఫ్రికా సౌతాఫ్రికా బ్యాటర్ టెంబా బవుమా పేరిట ఉండేది. బవుమా వరుసగా 13 సార్లు 25 ప్లస్ పైగా పరుగులు చేశాడు. ఐపీఎల్ 18లో పంజాబ్ కింగ్స్?తో జరిగిన మ్యాచులో బవుమా వరల్డ్ రికార్డ్?ను సూర్యకుమార్ యాదవ్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్ లో అదగొట్టిన సూర్య టీమిండియా అనేసరికి ఫెయిల్ అవుతున్నాడు. దీంతో నెటిజన్స్ సూర్యపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. టీ20 వరల్డ్ కప్ ముందు సూర్య ఫామ్ లోకి రావడం చాలా ముఖ్యం.

# నీరజతో నితిన్.. ఆ మ్యాజిక్ రిపీట్ అవుతుందా



మంచి అమెరికన్‌తో రిచా సిన్హా హాయిగా ఇంకా ట్రెండీ లుక్





కాజల్ అగర్వాల్ మోడ్రన్ టచ్‌తో రీగల్ శోభ

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. కొంతకాలంగా సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు వరుస విజయాలతో మెప్పించిన ఆయన.. ఇప్పుడు సక్సెస్ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్నారు. 2020లో వచ్చిన భీష్మ తర్వాత ఇప్పటి వరకు నితిన్ ఖాతాలో ఒక్క హిట్ కూడా పడలేదు. వరుసగా ఆరు డిజాస్టర్లు పడ్డాయి.దీంతో నితిన్ నెక్ట్స్ ఎవరి డైరెక్షన్ లో నటిస్తారోనేది పెద్ద క్వశ్చన్ మార్క్ గా మారింది. ఎందుకంటే ఆయన మార్కెట్ బాగా డౌన్ అవ్వగా.. కచ్చితంగా హిట్ పడాల్సిన అవసరం ఉంది. కానీ నితిన్ తదుపరి సినిమా విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. నిజానికి.. ఇప్పుడు ఆయన వేణు ఎల్దండి డైరెక్షన్ లో ఎల్లమ్మ మూవీ చేయాల్సి ఉంది.కానీ ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో అనుకున్న సినిమా ఆగిపోయినట్లు తెలుస్తోంది. శ్రీను వైట్లతో అనుకున్న ప్రాజెక్టు కేవలం ప్రచారానికే పరిమితమైంది. లిటిల్ హార్ట్స్ ఫేమ్ సాయి మార్తాండ్ డైరెక్షన్ లో మూవీ చేస్తారని వార్తలు వచ్చినా.. ఇప్పటి వరకు ఎలాంటి అనౌన్స్మెంట్ రాలేదు.దీంతో నితిన్.. కొత్త సినిమా ఎవరితో చేస్తారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. అయితే దర్శకురాలు నీరజ కోన.. నితిన్ తో సినిమా చేయనున్నట్లు తాజాగా వెల్లడించారు. ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ అయిన ఆమె.. తెలుసు కదా మూవీతో డైరెక్టర్ గా మారారు. రాడికల్ లవ్ స్టోరీతో రూపొందించిన ఆ సినిమా.. అనుకున్నంత స్థాయిలోొంప్పించలేకపోయింది.కొందరికి మూవీ నచ్చినా.. కమర్షియల్ గా వర్కౌట్ మాత్రం అవ్వలేదు. ఇప్పుడు నితిన్ తో మంచి లవ్ స్టోరీ తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే నితిన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఆ విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. నితిన్.. ఈసారైనా హిట్ అందుకుంటారా అని మాట్లాడుకుంటున్నారు.నిజానికి.. లవ్ స్టోరీలు నితిన్ కు బాగా కలిసి వస్తాయనే చెప్పాలి. గతంలో వరుస ఫ్లాప్స్ తో సతమతమైన నితిన్.. లవ్ స్టోరీ జోనర్ లో తెరకెక్కిన ఇష్క్ తో కమ్ బ్యాక్ ఇచ్చారు. ఆ తర్వాత గుండె జారి గల్లంతైందే సినిమాతో కూడా మెప్పించారు. బాక్సాఫీస్ వద్ద హిట్స్ ను అందుకున్నారు. కాబట్టి నీరజ కోనతో చేయబోయే సినిమాతో మ్యాజిక్ రిపీట్ అయితే నితిన్ కెరీర్ గాడిలో పడుతుంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com